RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :103 || హైదరాబాద్ || బుధవారం, మే 21, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



# జూన్ 5లోగా విచారణకు రండి

- కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు
- ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది
- సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది.

హైదరాబాద్

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంపై విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో, బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్ సీఎం కాగా, నీటిపారుదలశాఖా మంత్రిగా హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేశారు. 15 రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులలో కమిషన్ పేర్కొంది. జూన్ 5వ తేదీలోగా విచారణకు

# ఆ ఆరు ఎవరికి?

- మళ్లీ తెరపైకి కేబినెట్ విస్తరణ అంశం
- గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే
- ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే.
- ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు.



హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంపై మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారం లో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇదే విషయంపై రాష్ట్ర పీసీపీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్న దాటినా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువు దీరలేదు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు. ఈ ఏడాది ఉగాది వేళ తప్పకుండా విస్తరణ ఉంటుందని భావించి నప్పటికీ? జరగలేదు. అయితే తాజాగా మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనప్రాయంగా ధ్రువీకరించారు. శనివారం నిజామాబాద్ లో మాట్లాడిన ఆయన? పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని?. తుది నిర్ణయం మాత్రం పార్టీ హైకమాండ్ దే అంటూ ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు. పీసీసీ చీఫ్ ప్రకటన ద్వారా?. మంత్రివర్గ విస్తరణ ఈసారి తప్పకుండా ఉండొచ్చన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతాయి2024, డిసెంబర్

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



- పాకిస్థాన్‌లో కీలక పరిణామం..
- పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్‌కు పదోన్నతి
- ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోషన్ ఇచ్చిన పాక్ ప్రభుత్వం
- దేశంలోనే అత్యున్నత సైనిక హోదాగా గుర్తింపు
- ప్రధాని షెహబాజ్ షరీఫ్ కేబినెట్ సమావేశంలో ఆమోదం
- భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం

## విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి

- సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టంపై విచారణ
- మధ్యంతర ఉత్తర్వులపై కేంద్రం కీలక సూచన
- వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో విచారణ
- మధ్యంతర ఉత్తర్వులు మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరిన కేంద్రం
- కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు
- కేంద్రం వాదనను వ్యతిరేకించిన పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కపిల్ సిబల్, మనుసింఘ్వీ



### క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు
# తీసుకోవాలి



- ప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నాం.
- వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి.
- మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండి

రాజన్న సిరిసిల్ల

సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ పరిశీలకులు పక్రుద్దిన్ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్లు ,ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఎఐసిసి సెక్రటరీ గతంలో ఎన్ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా, పార్లమెంట్ సభ్యుడు గా ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ క్షేత్ర స్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ



### ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది

- బలోచిస్థాన్'పై సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు..
- 'బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది.
- దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది.

# నిర్లక్ష్యం అంచున డ్రైవింగ్

- రోజురోజుకూ పెరుగుతున్న సెల్ఫ్ యాక్సిడెంట్స్
- సెల్ఫ్ యాక్సిడెంట్లతో రహదారులు రక్తసిక్తం
- మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే
- ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలతో ఫలితం శూన్యం



హైదరాబాద్

రోడ్లపై అడ్డూ అదుపులేని వేగం, అంతకుమించిన నిర్లక్ష్యంతో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రహదారి ఖాళీగా ఉందని వాహనదారులు ప్రదర్శిస్తున్న తీరు నిండు ప్రాణాలను బలి తీసుకుంటోంది. హైదరాబాద్ లో సెల్ఫ్ యాక్సిడెంట్లు వరుసగా జరగడం తీవ్ర ఆందోళనను పెంచుతోంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం, పరిమితికి మించి వేగంతో దూసుకెళ్లడం, హెచ్చరికల్ని పట్టించుకోకపోవడం వాహనదారుల నిర్లక్ష్యంతో స్వీయ ప్రమాదాలు తరచూ నమోదవుతున్నాయి. నియంత్రణకు తీసుకుంటున్న చర్యలతో మాత్రం ఫలితం ఏ మాత్రం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం(మే 20) ఔటర్ రింగు రోడ్డుపై ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతిచెందారు. వాహనదారు స్వీయ తప్పిదం, నిబంధనలు పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను సెల్ఫ్ యాక్సిడెంట్ అంటారు. డ్రంకెన్ డ్రైవ్, సిగ్నళ్లను పట్టించుకోకుండా దూసుకెళ్లడం, ఓవర్ టేక్, అతివేగం, ఆగి ఉన్న వాహనాన్ని, డివైడర్‌ని ఢీకొట్టడం

# సంపాదకీయం

## ఇకనైనా మేల్కొనాలి

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది పసిపిల్లలతో సహా పదిహేడు మంది ప్రాణాలు అందులో కాలి బూడిదయ్యాయి. ఈ వార్త వినగానే మన గుండె ఎంత బరువెక్కిందో కదా? దేశంలో వేగంగా పెరుగుతున్న నగరాలు ఇలాంటి విపత్తులకు ఎందుకు నిలయంగా మారుతున్నాయి అనేది మనం తప్పకుండా ఆలోచించాల్సిన విషయం. ఇవి కేవలం అనుకోకుండా జరిగే ప్రమాదాలు అనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి మన నియంత్రణలో, వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగానే జరుగుతాయి. వీటి వెనుక చాలా కారణాలున్నాయి. భవన నిర్మాణ నిబంధనలు సరిగా పాటించకపోవడం, మౌలిక సదుపాయాల కొరత, అజాగ్రత్త, బాధ్యతారాహిత్యం ఇవన్నీ కలిసి ఒక విషాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఇలాంటి విపత్తులనుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు కాలిపోతున్నాయో లోతుగా అర్థం చేసుకోవాలి. మనం భవనాలను ఎలా కడుతున్నామో, ఎలా వాటిని పర్యవేక్షిస్తున్నామో, వాటిలో ఎలా నివసిస్తున్నామో అనే దానిపై సమూల మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మంటలు అంటుకోవడానికి కారణాలు చూస్తే సాధారణంగా మనకు ముందుగా వినిపించేవి ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌లు. పాతబడిపోయిన వైరింగ్, సరిగా నిర్వహించని విద్యుత్ వ్యవస్థలు, అవసరానికిమించి భారం మోస్తున్న సర్క్యూట్లు, నాణ్యతలేని వైర్లు, శిక్షణలేని వ్యక్తులు చేసే మరమ్మతులు. ఇవన్నీ షార్ట్ సర్క్యూట్లకు దారితీస్తాయి. మనం ఉండే ఇంట్లో పనిచేసే చోట ఎలక్ట్రికల్ వైరింగ్ ఎలా ఉంది?ఎప్పుడైనా తనిఖీ చేయించామా? ఈ చిన్న విషయాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. అలాగే వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, పాడైపోయిన రెగ్యులేటర్లు లేదా గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే వస్తువులను –పెయింట్స్, ప్లాస్టిక్, రసాయనాలు వంటివి జాగ్రత్త లేకుండా ఇంట్లోనో, దుకాణాల్లోనో నిల్వచేయడం చాలా ప్రమాదం. వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సిగరెట్లు తాగేటప్పుడు నిర్లక్ష్యంగా ఉండటం వంటి చిన్నచిన్న పొరపాట్లు కూడా క్షణాల్లో పెద్ద మంటలకు కారణమవుతాయి.

మన నగరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయి. కానీ ఆ పెరుగుదల ప్రణాళికాబద్ధంగా లేదు. దీనివల్ల జనసాంద్రత విపరీతంగా పెరిగిన్నది. కింది అంతస్తులో దుకాణాలు, పైన నివాసాలు ఉండే భవనాలు మనం చూస్తేనే ఉన్నాం. వీటిలో ఒకదానికొకటి అంటుకునే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా పాత నగరాలలోని ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలు, అగ్నిమాపక వాహనాలు వెళ్లడానికి, రెస్క్యూ సిబ్బంది పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. అక్రమ నిర్మాణాల సంగతి చెప్పనక్కర్లేదు. అవి అత్యవసర మార్గాలను మూసివేస్తాయి. భవనాలను మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగినప్పుడు బయటపడటం కష్టమవుతుంది. మనకు అగ్ని భద్రతా నియమాలు లేవా? అంటే ఉన్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్ వంటివి, రాష్ట్రాల అగ్నిమాపక చట్టాలు భవనాలను ఎలా కట్టాలో, ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోవాలో చెబుతాయి.

కానీ వీటి అమలులో తీవ్రమైన లోపాలున్నాయి అనేది ఒప్పుకోవాల్సిన నిజం. తనిఖీలు చేసే అధికారులు సరిపోవడం లేదు. వారికి అవసరమైన ఆధునిక పరికరాలు లేవు. అనుమతులు, తనిఖీల ప్రక్రియ చాలా జాప్యంతో కూడుకున్నది లేదా అవినీతికి తావు ఇస్తుంది. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. జరిమానాలు అంత ఎక్కువగా ఉండవు, కేసులు నెమ్మదిగా నడుస్తాయి. తప్పనిసరిగా ఉండాల్సిన ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుండానే అనేక భవనాలు పనిచేస్తున్నాయి. భవనాలను కట్టే కొందరు వ్యక్తులు ఖర్చు తగ్గించుకోవడానికి నిబంధనలను పాటించరు. భద్రత కంటే డబ్బుకే ప్రాధాన్యత ఇస్తారు. ఇంకా చెప్పాలంటే భద్రత పట్ల నిర్లక్ష్యం అనేది ఒక సంస్కృతిగా మారిపోయింది. భవనాలలో నివసించే వారికి, పనిచేసే వారికి అగ్నిప్రమాదం వస్తే ఏం చేయాలో, అత్యవసర మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. అగ్నిప్రమాద పరికరాలు ఉన్నా ఎలా వాడాలో తెలీదు. రెగ్యులర్ ఫైర్ డ్రిల్స్ ప్రైవేట్ భవనాలలో చాలా అరుదు. ప్రభుత్వాలు, అధికారులు, భవనాల యజమానులు, అందులో నివసించే ప్రజలు అందరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి. ముందుగా చట్టాలను కఠినంగా అమలు చేయాలి. కేవలం చట్టాలు ఉండటం కాదు, వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయాలి. ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇరుకైన ప్రదేశాలకు వెళ్లగలిగే చిన్న ఫైర్ టెండర్లు వంటివి వారికి అందించాలి. యజమానులు, నిర్వాహకులు తమ భవనాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను తీసుకోవాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, నిర్వహణ చేయించాలి. అగ్ని ప్రమాదం వస్తే ఎలా వ్యవహరించాలో అక్కడ నివసించే వారికి, పనిచేసే వారికి శిక్షణ ఇవ్వాలి. భద్రతా లోపాలు కనిపిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలి.

అభివృద్ధి చెందుతున్నామని సంతోషిస్తున్నాం కానీ, భద్రత పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి ప్రాణ నష్టం జరుగుతుంది. అగ్ని భద్రత అనేది ఎవరో ఒకరి బాధ్యత కాదు, మనందరి బాధ్యత. అవగాహన ఉంది, నియమాలు ఉన్నాయి, కానీ అమలు చేయడంలోనే సమస్య ఉంది. బాధ్యత తీసుకోవాలి, కలిసి పనిచేయాలి. అప్పుడే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఆపగలం. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మనం మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# మానవాళికి ఉపద్రవంగా ఉగ్రవాదం

ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచాన్ని కుదిపేస్తున్నది. అకారణ చట్టవ్యతిరేక హింసాత్మక, ప్రమాదకర, విధ్వంసక ఘటనలకు పాల్పడి ప్రజల్లో భయాందోళనలా కల్పించాన్ని ఉగ్రవాదం అని పిలుస్తాం. అగ్రరాజ్యం అమెరికా నుంచి నిరుపేద దేశాల వరకు అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మానవీయతను మట్టుపెట్టడమే పాశవిక ఉగ్రవాదుల లక్ష్యం. ప్రపంచంలో అశాంతి రేపడమే వారి అభిమతం. రక్తపాతం అమానవీయమని, ఉగ్రవాదం పాశవిక చర్య అని, తీవ్రవాద ఆలోచనలు పశుత్వానికి నిదర్శనమని తెలుసుకోవాలి. ఉగ్రవాదమే కనిపించని ప్రపంచంలో స్వేచ్ఛగా శాంతి పావురాలు ఎగిరే రోజులు రావాలని ఆశిద్దాం. ఒకరిని అకారణంగా చంపడం పశుత్వం. మానవుడే మరో మానవుడి ప్రాణాలు తీయడం నీచమైన చర్య. ఉగ్రవాదం అంటేనే విధ్వంసం, వినాశనం అని ఉగ్ర మూరు?లు తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడుల కారణంగా 2023లో 21, 596 మంది, 2022లో 21,957 మంది, 2021లో 23,712 మంది, 2020లో 29,326 మంది, 2019లో 26,273 మంది, 2018లో 32,864 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తం అయ్యిందని గత హింసాత్మక చరిత్ర రుజువు చేస్తున్నది. అన్ని దేశాలు ఉగ్ర కోరల్లో చిక్కి విలవిల్లాడడం చూస్తున్నాం. గత శతాబ్ద కాలంలో జరిగిన పలు ముఖ్య ఉగ్ర దాడుల వివరాలను చూస్తే ఉగ్ర విషకోరలు ఎంత ప్రమాదకరమో అవగతం అవుతుంది. 1920లో న్యూయార్క్ వాల్ స్ట్రీట్ ఉగ్రదాడుల్లో 40 మంది, 1946లో జెరుసాలెం బాంబు దాడుల్లో 91 మంది, 1961లో పార్సియన్ గల్ఫ్‌లో 238 మంది, 1978లో ఇరాన్ సినిమా రెక్స్ ఫైర్‌ఫాక్స్ 470 మంది, 1983లో బీరూట్ లెబనాన్‌లో 307 మంది, 1988లో స్కాట్‌లాండ్‌లో 270 మంది, 1992లో అర్జంటీనాలో 242 మంది మరణించడం జరిగింది. 1993లో అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూల్చివేతలో ఆరుగురు మరణించగా 1,042 మంది గాయపడడం, 1994లో ర్వండాలో 1,139 మంది, 1997లో అల్జీరియాలో జరిగిన వివిధ దాడుల్లో 1200లకు పైగా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 1998లో టాంజానియాలో 224 మంది, 1999లో రష్యాలో 307 మంది అమాయకులు ఉగ్రవాదుల దాడుల్లో కన్ను మూశారు. 2001లో ఆంగోలాలో 252 మంది, 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన అల్‌ఖైదా దాడుల్లో 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. 2002లో ఇండోనేషియాలో 204 మంది, 2007లో ఇరాక్‌లో 796 మంది 2014లో ఇరాక్‌లో 1,700 మంది, 2014లో ఇరాక్‌లో 953 మంది, 2017లో అఫ్ఘానిస్థాన్ కారు బాంబు దాడుల్లో 150 మంది, 2019లో శ్రీలంకలో 259 మంది, 2020లో ఇథియోపియా 766 మంది, 2022లో నైజీరియాలో 200 మంది, 2023లో పాకిస్థాన్‌లో 101 మంది, 2023లో ఇజ్రాయిల్‌లో 1,207 మంది, 2024లో ఇరాన్‌లో 105 మంది, 2025లో అమెరికాలో 15 మంది, 2025లో భారత్‌లో 28 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు ఇస్లామిక్ ఉగ్రవాదుల చేతుల్లో నిండు ప్రాణాలు కోల్పోయారు. భారతదేశ చరిత్రలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు సర్వసాధారణం అయ్యాయి. భారత్‌లో 2007 నుంచి 2017 వరకు ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన 12,002 దాడుల్లో 19,866 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు మరణించగా, 30,544 మంది గాయపడ్డారు. భారత్‌లో ఉగ్రవాదులు జరిపిన ముఖ్యమైన దాడుల్లో 1993లో జరిగిన ముంబాయి దాడుల్లో 257 మంది, 2001లో పార్లమెంట్‌పై దాడిలో ఐదుగురు, 2006లో జరిగిన ముంబాయి రైలు దాడుల్లో 209 మంది, 2008 ముంబాయి బాంబు దాడుల్లో 166 మంది, 2016 కె అండ్ కె ఊరి దాడుల్లో 19 మంది సైనికులు, 2019 పుల్వామా దాడుల ఘటనలో 40 మంది సైనికులు, 22 ఏప్రిల్ 2025 పెహల్గామ్ దాడుల్లో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పెహల్గామ్ దుర్ఘటన తర్వాత భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రతి చర్యలో భాగంగా పాకిస్థాన్‌లోని 09 ఉగ్ర స్థావరాలు నేలమట్టం కావడం, తదనంతర ఆపరేషన్ సింధూర్ 2.0 దాడుల్లో పాక్‌లోకి ముఖ్య మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడం, తాత్కాలిక కాల్పుల విరమణకు రావడం మనకు తెలుసు. ఇక నుంచి ఏ చిన్న ఉగ్రదాడులా భారత్‌లో జరిగినా, దానిని యుద్ధంగా భావిస్తామని భారత్ పేర్కొనడం సముచితంగా ఉన్నది. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిందే. ఉగ్రవాదుల్ని నిర్దయగా అంతం చేయాల్సిందే.

అభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తున్న ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఉగ్రవాదుల కదలికలను కట్టడి చేస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలతో దౌత్య సంబంధాలను తుంచుకొని కఠిన చర్యలు తీసుకోవలసిందే. భారత 6వ ప్రధాని రాజీవ్ గాంధీని 21 మే 1991న తమిళనాడు, శ్రీపెరంబుదూర్ నగరంలో ఉగ్ర దళాలు బెల్ట్ బాంబులు ధరించి చేసిన బాంబు దాడుల్లో మరణించడం మనకు తెలుసు. ఈ దుర్ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 21 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" లేదా "నేషనల్ ఆంటీ–టెర్రరిజమ్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. ఉగ్రవాద దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతకు శాంతియుత సన్మార్గం చూపడం, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించడం, ఉగ్రవాదం పట్ల సదస్సులు/చర్చలు/విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రపంచ శాంతి/ఐక్యత/మతసామరస్యాలను నెలకొల్పడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 2025 జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ఉగ్రవాదం వద్దు, శాంతి సహజీవనమే ముద్దు" అనే నినాదాన్ని తీసుకోవడం జరిగింది. నేటి యువత దృష్టిని ఉగ్రవాదం నుంచి దూరం చేయడం, వారిలో దేశభక్తిని రగల్చడం, జాతీయ సమైక్యత ప్రయోజనాలను వివరించడం, ప్రేమ పునాదిగా పౌర సమాజం ముందుకు సాగడం, ఉగ్రదాడుల్లో గాయపడిన వారికి ఆపన్నహస్తం అందించడం, శాంతియుత సహజీవనానికి రాచబాటలు వేయడం ప్రస్తుత కర్తవ్యంగా భావించాలి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టి, మానవీయతను ఆలింగనం చేసుకుందాం.

# తేనీటితో మానసిక ఉల్లాసం

టీ ఉత్పత్తి చేసే దేశాలలో, ముఖ్యంగా తలసరి వినియోగం సాపేక్షంగా తక్కువగా ఉన్న టీ ఉత్పత్తి చేసే దేశాలలో డిమాండ్‌ను విస్తరించే దిశగా ఎక్కువ ప్రయత్నాలు చేయాలని, సాంప్రదాయ దిగుమతి చేసుకునే దేశాలలో తగ్గుతున్న తలసరి వినియోగాన్ని పరిష్కరించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఇంటర్ గవర్నమెంటల్ గ్రూప్ ఆన్ టీ పిలుపును తిరిగి నొక్కి చెబుతూ, జనరల్ అసెంబ్లీ మే 21ని అంతర్జాతీయ టీ దినోత్సవంగా ప్రకటించాలని నిర్ణయించింది. తేనీరు ఒక పానీయం. తేయాకును నీటిలో మరిగించి వచ్చిన ద్రావకాన్ని తేనీరు (టీ) అంటారు. మానవ దేహానికి ఉత్తేజాన్ని కల్గించే ఆహార పదార్థాలలో టీ ప్రథమ స్థానంలో ఉంటుంది. దీనిలో పంచదార, పాలు కలుపుకొని త్రాగుతారు. నిద్ర లేచింది మొదలు నిద్ర పోయే వరకు మనిషి జీవితంలో టీ పాత్ర అమోఘమైంది. నిస్సత్తువగా ఉన్నా, ఉల్లాసంగా ఉన్నా టీ త్రాగడానికి అత్యంత ఉత్సాహాన్ని చూపడం జీవితంలో ఓ అంతర్భాగమై పోయింది. సగటు భారతీయుల్లో దాదాపు సగం మందికి పైగా టీ సేవిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం మానసిక విశ్రాంతి కోసం కాఫీ సేవించడం అలవాటుగా ఉండేది. ఇళ్ళలో కూడా కాఫీ మాత్రమే వాడుకలో ఉండేది. ఫిల్టర్ కాఫీ బాగా వాడుకలో ఉన్న రోజుల్లో ఇన్‌స్టంట్ కాఫీలు రావడం, వాటితోపాటు పలు రకాల టీ పౌడర్లు మార్కెట్‌లోకి విడుదల కావడం, టీకి జనసామాన్యంలో అధిక వినియోగం ఏర్పడడం, పైగా అది సామాన్య మానవుడికి అందుబాటు ధరలలో లభించడం టీకి మరింత ప్రాధాన్యత పెరగడానికి దోహదపడింది. చరిత్ర ప్రకారం.. టీని క్రీస్తుపూర్వం మొదటిసారిగా 2737లో చైనా చక్రవర్తి షెన్‌నంగ్ కనిపెట్టారు. ఆయన తాగే వేడి గిన్నెలో టీ తేయాకు పడిందట.. దాని నుంచి వచ్చిన టేస్ట్ ఆయనకు నచ్చడంతో మొదట బ్లాక్ టీ పుట్టుకొచ్చింది. ఆ తరువాత టీని...మనం తాగే విధంగా తయారు చేయడానికి 3 సంవత్సరాలు పట్టింది.అలాగే శతాబ్దాలుగా టీని ఔషధంగా వాడుతూ వచ్చేవారు. టీని తాగడానికే కాకుండా.. వివిధ రకాల మందులో విరివిగా ఉపయోగించేవారు. 15వ శతాబ్దంలో నాగరిక ప్రపంచంలో టీ త్రాగడం ప్రారంభ మయ్యింది. 17వ శతాబ్దంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వినిమయ పద్ధతిలో బట్టలు, వెండికి, అనధికారికంగా నల్లమందుకు బదులుగా టీని చైనా నుండి దిగుమతి చేసుకునేది.చైనా నుండి బ్లాక్, గ్రీన్ టీ రకాల విత్తనాలను లార్డ్ మెకార్టెనీ తెప్పించి, భారతదేశంలో 1793 లో కలకత్తా బొటానికల్ గార్డెన్స్‌లో ప్రవేశ పెట్టాడు. ఇవి పశ్చిమ బెంగాల్, కచార్, నీలగిరి ప్రదేశాలలో నాటబడ్డాయి. చాలాకాలం తర్వాత 1823 లో బ్రిటన్‌కు చెందిన బ్రూస్ సోదరులు అస్సాంలో దేశీయంగా తేయాకును కనిపెట్టి నప్పుడు భారతదేశంలో టీ ఉత్పాదన ప్రారంభమయ్యింది. విస్తారంగా టీ వృద్ధి చెందే ప్రాంతాలను వీరు కనుగొన్నారు. ఇవి సింగ్‌ఫో జాతులు తోటల పెంపకంలో మిగిలినవై ఉండవచ్చు. ఈ కొండ ప్రదేశాలలో జనులు టీ ఆకులతో చేసిన నాటు సారాను త్రాగుతూ ఉండేవారు. మొట్టమొదట 1838 లో దిబ్రుఘర్ నుంచి 8 పెట్టెలు ఎగుమతి చేయ బడ్డాయి. ఈ బ్లాక్ టీ సౌచోంగ్, పీకో అని రెండు గ్రేడులుగా చాలా ప్రసిద్ధి పొందింది. చైనాతో 1833 లో



ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధిపత్య వ్యాపార సంబంధాలు చెడిపోయి నప్పుడు, ఇంగ్లాండు భారతదేశంలో టీ ఉత్పాదనకు తీవ్ర మైన ప్రయత్నాలు ప్రారంభించింది. 1860 కి చైనా టీ ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వృద్ధిపొందింది. 1880లలో అమెరికాలో మొదటిగా టీ బ్యాగుల వాడకం మొదలైంది. వ్యాపారం నిమిత్తం అక్కడివారికి టీని టేస్ట్ చేయడానికి టీ పొడిని చిన్న బ్యాగుల్లో వేసి ఇచ్చారు. 18వ శతాబ్దం నుంచీ రెండో ప్రపంచ యుద్ధం వరకూ అమెరికాలో గ్రీన్ టీ ఫేమస్. తైవాన్‌లో 1980 నుంచీ బబుల్ టీ అంటే బుడగల టీ వాడకంలో ఉంది. చిక్కటి టీని గిలక్కొట్టి ఇస్తారు. 1904లో వర్జీనియాలో ఐస్‌టీని కనిపెట్టారు. కొన్ని ఐస్ ముక్కలపై టీని పోసి తాగేవారు.నేడు అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ప్రాంతాలు భారతదేశంలో టీని అధికంగా ఉత్పాదించే రాష్ట్రాలుగా ప్రసిద్ధి పొందాయి. భారతదేశపు టీ ఉత్పాదక ప్రదేశాలలో త్రిపుర, కర్ణాటక, మణిపూర్, సిక్కిం, అరుణా చలప్రదేశ్ ముఖ్య పాత్రను వహిస్తున్నాయి. నీలగిరి కొండలలో భారత దేశపు ఉత్తమ రకం టీ ఉత్పాదించ బడుతుంది. మొత్తం సుమారు 98 శాతం టీని ఉత్పాదిస్తున్నాయి. సతత హరితపు మొక్క అయిన టీకి వర్షపాతం అధికంగా ఉండాలి. అప్పుడే అది పుష్కలంగా, సమృద్ధిగా పెరుగుతుంది. దిగుబడి అధికంగా ఉంటుంది. సముద్ర మట్టానికి ఎత్తుగా ఉండే ప్రదేశాలలో పెరిగే టీ ఉత్తమమైనది. కానీ మైదానాలలో పెరిగే టీ వల్ల అధిక ఫలసాయం వస్తుంది. దాదాపు ప్రతి దేశంలోనూ టీ వినియోగంలో ఉన్నా భారతదేశం ఉత్పాదించే టీ వైవిధ్యానికీ, విశిష్టతకూ ప్రసిద్ధి పొందింది. పశ్చిమ బెంగాల్ లోని డార్జిలింగ్ టీ మిక్కిలి నాణ్యమైనది. ఇది సువాసన భరితమైనది. ముఖ్యంగా ఇక్కడి మంచుతో కూడిన హిమాలయ పర్వత వాతావరణ పరిస్థితుల వల్ల, ఈ ప్రదేశంలో భూసార రచనా విధానం వల్ల ఇక్కడ ఉత్పత్తి కాబడే టీకి ప్రత్యేక రుచి, సువాసన సిద్ధిస్తుంది. భారతదేశంలో తేయాకు సాగు ప్రాతిపదికగా అనేక మందికి జీవనోపాధి కలుగుతోంది. ఈ రంగంలో సుమారు 20 లక్షల మంది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ శ్రామికులు ఉన్నారు. వీరిలో 50 శాతం స్త్రీలు ఉన్నారు. చైనా, జపాన్‌లలో టీ త్రాగడం విస్తారమైన తంతుతో కూడిన ఒక గొప్ప ఉత్సవం గా పరిణమించింది. అక్కడ టీ డికాక్షను కాచి పంచదార, పాలు కలపకుండా త్రాగుతారు. ఒక్కొక్కప్పుడు నిమ్మరసం, పంచదార కలిపి త్రాగుతారు. అమెరికాలో సామాన్యంగా టీలో ఐస్ వేసి, పంచదారతో త్రాగుతారు. భారతదేశం, బ్రిటన్‌లలో పాలు, పంచదార కలిపి త్రాగుతారు. టిబెటియన్‌లు గ్రీన్ టీని ఉప్పు, యాక్ వెన్నతో కొయ్య కప్పులలో త్రాగుతారు. ఆఫ్రికాలో డికాక్షనును చిలికి నురగగా తయారు చేసి త్రాగుతారు. పశ్చిమ ఆసియాలో టీని యాలకులతో కలిపిన డికాక్షన్‌తో త్రాగితే, భారత దేశంలో గుజరాతీలు మసాలా టీ త్రాగుతారు. బ్లాక్ లేక గ్రీన్ టీని ఏలకులు, కొట్టిన బాదంపప్పు కలిపి కహ్వా అని కాశ్మీరీలు త్రాగుతారు. ఇది చాల పుష్టికరమైన, రుచికరమైన పానీయం. గ్రీన్ టీ లేదా ఆకుపచ్చ తేనీరు, అల్లం తేనీరు, తెల్ల తేనీరు, నల్ల తేనీరు, డార్జిలింగ్ టీ ఇలా పలు రకాలుగా ఉన్నాయి. టీ సహజమైన పానీయం. దీనిలో రసాయనిక పదార్థాలుగానీ, కృత్రిమ సువాసనల ద్రవ్యాలుగానీ, ఇతర రంగులుగానీ చేరి ఉండవు. ఇది ఆరోగ్యదాయకమైన, శక్తిదాయకమైన పానీయం. దీనిలో విటమిన్లు ముఖ్యంగా బీ గ్రూప్ విటమిన్లు, రిబోఫ్లేవిన్, నియాసిన్ ఉంటాయి. దీన్లో అతి తక్కువగా లభించే కెఫీన్ మానవ శరీరానికి ఆరోగ్యకరమైనది. అపాయకారి కాదు. తేనీరువల్ల కలిగే ప్రయోజనాలలో, రోజూ టీ తాగేవాళ్లలో ఎముకలు బలంగా ఉంటాయి. బ్లాక్ టీ తాగేవారిని ఫ్లూ జ్వరాలు లాంటివి అంత త్వరగా దరిచేరవు. రోజూ మూడు నాలుగు కప్పుల టీ తాగేవారిలో గుండె పోటు ప్రమాదం 21 శాతం తగ్గుతుంది. టీలో ఉండే ఫ్లోరైడ్ దంతాలు దృఢపడేందుకు సాయపడుతుంది. తేనీరులోని ఫ్లేవనాయిడ్స్ గుండెను ఆరోగ్యవంతంగా పనిచేయిస్తాయి. గ్రీన్, బ్లాక్ టీలలో ఉండే ఎల్–థయానైన్ ఒత్తిడిని తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ రాకుండా కాపాడతాయి. అనేక రకాల అలెర్జీలకు టీ విరుగుడు. టీ డీహైడ్రేషన్ సమస్యనూ దూరం చేస్తుంది. అలాగే టీ వల్ల నష్టాలూ లేక పోలేదు. ఆహారముతో పాటు టీని తీసుకుంటే ఆహారము లోని పోషక పదార్థములు శరీరము గ్రహించడంలో ఇబ్బంది కలుగుతుంది. ముఖ్యంగా ' ఐరన్ ' టానిన్ తో కలిసి పనికిరాకుండా పోతుంది. టీ ఎక్కువగా తాగితే కడుపులో అసిడిటీ పెరిగి అల్సర్ రావడానికి అవ కాశ ముంటుంది. టీ మెదడుని ఉత్తేజ పరిచి నందున శరీరం హుషారుగా ఉన్నా కొంత సేపటికి దాని ప్రభావము తగ్గి మెదడు డిప్రెషన్ కు లోనవుతుంది. విద్యార్థులు టీ తాగి నిద్ర రాకుండా చదివినా, ఏకాగ్రత ఎక్కువ సేపు నిలువదు. టీ ఎక్కువ సార్లు త్రాగే వారికి ఆకలి మందగించి భోజము తీసుకోవడం తగ్గడం వలన ఆరోగ్యము క్షీణిస్తుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అవధానంలో అసమాన ప్రతిభుడు



తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు అందించిన ప్రసిద్ధ సాహితీవేత్త, అవధాన చక్రవర్తి రాళ్ళబండి కవితా ప్రసాద్. ఒకవైపు ఉద్యోగ రంగంలో సమర్థ అధికారిగా పేరు తెచ్చుకుంటూనే, మరో వైపు కవితా క్షేత్రంలో అందెవేసిన చేయిగా, అవధాన ప్రక్రియలో అసమాన ప్రతిభునిగా, నిర్విరామ సాధనలో సాటిలేని మేటిగా వినుతికెక్కిన నిరంతర కృషీవలుడు రాళ్ళబండి. అవధాన విద్యలో పరిపూర్ణత్వం కోసం అంకిత భావంతో చిత్తశుద్ధితో ధృఢ సంకల్పంతో శ్రమించి సిద్ధి పొందిన తాపసి ఆయన. కవిత్వం పట్ల మోజుతో తన పేరును తల్లిదండ్రులు పెట్టిన వేంకటేశ్వర ప్రసాద్ పేరును కవితా ప్రసాద్‌గా మార్చుకున్న కవితాభిమాని కవితా ప్రసాద్. సాంప్రదాయ అవధానానికి ఆధునిక పోకడలను నేర్పిన రాళ్ళబండి కవితా ప్రసాద్ కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం నెమలిలో 1961 మే 21న జన్మించారు. కవితా ప్రసాద్ నెమలిలో పదవ తరగతి వరకు చదివారు. తండ్రి కోటేశ్వరరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో తరచూ బదిలీ అయ్యేవారు.

ఆ క్రమంలో సత్తుపల్లిలో కవితా ప్రసాద్ డిగ్రీ చేశారు. అవధాన విద్య ఆరంభ వికాసాలపై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీహెచ్‌డీ చేశారు. అనంతర కాలంలో ఇదే యునివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. కవితాప్రసాద్ చిన్నప్పటి నుంచే సాంస్కృతిక రంగం పట్ల ఆసక్తి కనబరిచారు. అవధాన విద్య పట్ల మక్కువ పెంచుకొని జీవితకాలం ఆ ప్రక్రియలో రాణించారు. దాదాపు 500కి పైగా అవధాన సభలను ఆయన నిర్వహించారు. అష్టావధానం, శతావధానం, ద్విశతావధానం, నవరసావధానం, తదితర విశిష్టమైన, అతి క్లిష్టమైన దశలను సమర్థంగా పరిచయం తెలుగు సాహితీ లోకానికి చేశారు. తెలుగు నేలపై గుబాళించిన ఈ ప్రాచీన సాహితీ ప్రక్రియలను ఎల్లలు దాటించారు. అమెరికాలోని తెలుగు భాషా, సాహితీ ప్రియులు ఆయన కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఈ కృషిలో కొంత ఆయన జీవితకాలం లోనే గ్రంథస్థం అయింది. అలా ఒంటరి పూలబుట్ట, పద్మ మంటపం, అగ్నిహింస, ఇది కవి సమయం తదితర సంపుటులను వెలువరించారు. ఆధునిక నృత్య రూపక ప్రక్రియలో పంచకన్య, పంచకావ్యాలను రచించారు. ఈ రూపకాలను 24 గంటల్లోనే సిద్ధం చేసి ప్రముఖ నృత్య కారిణి మంజు భార్గవితో ప్రదర్శింప జేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. కవితాప్రసాద్ కృష్ణా జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో 1961, మే 21వ తేదీన జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు వేంకటేశ్వర ప్రసాదరాజు. కవిత్వం పట్ల మోజుతో తన పేరును కవితా ప్రసాద్‌గా మార్చుకున్నారు. తండ్రి కోటేశ్వర రాజు తెలుగు పండితులు. తల్లి పేరు రత్నవర్ధనమ్మ. సత్తుపల్లిలో గణితశాస్త్రం ఐచ్ఛిక అంశంగా పట్టభద్రులయ్యారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో అవధాన విద్యపై మసన చెన్నప్ప పర్యవేక్షణలో పి.హెచ్.డి. చేశారు. కవితా ప్రసాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చాలా తక్కువ మంది చేసే అవధాన విద్య మీద పి.హెచ్.డి పూర్తిచేశారు. ఒక పక్క గ్రూప్ 1 ప్రభుత్వ అధికారిగా ఉద్యోగం చేస్తూనే... మరోపక్క తనకెంతో ఇష్టమైన తెలుగు సాహిత్యంలో శిఖరాలను అందుకున్నారు. ఆశించిన గమ్యాన్ని చేరుకున్నారు. ఆయన 500కు పైగా అవధానాలను నిర్వహించారు. వాటిలో అష్టావధానాలతో పాటుగా శతావధానాలు, ద్విశతావధానాలు ఉన్నాయి. సంప్రదాయ అవధానంతో పాటు కథ, వచన కవిత, గణితం వంటి అనేక ప్రక్రియలను అవధానంలో చొప్పించారు. ఒక సందర్భంలో 25 నిమిషాలలో విచిత్ర అష్టావధానం చేసి అసమాన ప్రతిభను ప్రదర్శించారు. పండితుల మెప్పు పొందారు. వరంగల్ లోని భద్రకాళి దేవాలయంలో ఏకదిన శతకరచన ధార అనే కార్యక్రమాన్ని చేపట్టి ఒకే రోజులో ఆశువుగా శతకాన్ని చెప్పారు. ఆశుకవితా ఝరి పేరుతో గంటకు 500 పద్యాలు ఆశువుగా చెప్పి ఔరా అనిపించు కున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్–1 అధికారిగా సాంఘిక సంక్షేమ శాఖలో వివిధ రకాల సేవలను అందించారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖలో సుదీర్ఘ కాలం సాంస్కృతిక విభాగంలో అనేక హొదాల్లో సేవలు అందించారు. రెండు పర్యాయాలు సంచాలకులుగా పనిచేశారు. ఆయన పర్యవేక్షణలో నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు తిరుపతిలో జరిగాయి.

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శిగా ఆయన పనిచేశారు. ఆ కాలంలో 'సప్తగీతధామ', 'కవిసార్వభౌమ' పేరిట వేంకటేశ్వర సంకీర్తనలను రచించి సీడీ రూపంలో అందించారు. దాదాపు పాతికేళ్ల తరువాత ప్రతిష్టాత్మకంగా జరిగిన మహాసభలకు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

నాటి రాష్ట్ర మంత్రి కడియం శ్రీహరి వద్ద పీయస్ గా బాధ్యతలు నిర్వర్తించారు. కవితా ప్రసాద్ 2015 మార్చి 15న హైదరా బాదులో హృద్రోగంతో మరణించారు.

# ఉపాధ్యాయులకు బోధన శిక్షణ ప్రారంభం




పెద్దపల్లి జిల్లా, మే20(ప్రుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు మండల స్థాయిలో బోధన శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ మే 20 నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగనుంది. మండల విద్యాధికారి సిరిసిల్ల మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాలల తిరిగి ప్రారంభానికి ముందు ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను మెరుగుపరచే ఉద్దేశంతో ఈ శిక్షణ చేపట్టబడింది. తెలుగు, ఆంగ్ల భాషల్లో చదవడం, గణితంలోని నాలుగు ప్రాథమిక చర్యల్లో విద్యార్థులకు పట్టు వచ్చేలా శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే బోధనోపకరణాల వాడకం, డిజిటల్ పాఠాలు ఎలా నేర్పాలి, వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టే కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ 1,) ఆధారిత బోధనపై అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణను జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన ఆర్పీలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు మంచి నైపుణ్యం కలిగినవారిగా ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను నిస్సందేహంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు సదయ్య, స్వప్న, మల్లికార్జున్, వేణు, కుమార్, దేవేందర్, భానుచందర్, రాజేందర్ లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాభూమి మాకే ఇప్పించండి

హుస్నాబాద్ మే20(ప్రుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేంద్రంలోని మా భూములు మాకే కావాలని అక్కనపేట తాసిల్దారును వేడుకున్న పెద్దతండ గ్రామ ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి సదస్సు లో భాగంగా నేడు పెద్ద తండకు గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ రెవెన్యూ అధికారులకు మరియు తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించిన పెద్ద తండా ప్రజానీకం ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ మోత్కులపల్లి, పెద్ద తండా గ్రామ శివారులో సర్వేనెంబర్ 282 / A/D అందులో దాదాపు 80 ఎకరాల భూమీ ఇది ప్రజల భూమి గ్రామ ప్రజలు గత 30 సంవత్సరాల క్రితం గ్రామంలో ఉన్నటువంటి పెద్దల పేర్ల మీద పట్టాలు ఉండేది. గ్రామ ప్రజలు ఆనాటి నుండి ఇప్పటివరకు గ్రామ ప్రజల ఆధీనంలో అట్టి భూమి కలదు ఆ భూమిలో పశు



వుల మేపుటకు గ్రామ ప్రజలు ఆనాడు శిస్తూ రూపంలో డబ్బులు చెల్లించినారు. ఈ భూమి పెద్ద తండా ఒకరి పెద్దమనిషి పేరు మీద. మరియు మోత్కులపల్లి గ్రామ పెద్దమనిషి పేరు మీద ఆనాడు పట్టాలు ఉండేది తాత ముత్తాతల నుండి అట్టి భూమిలో కాస్తు కబ్జాలో ప్రజలే ఉంటున్నారు అక్కన్నపేట మండలం మాజీ ఎంపీపీ లక్ష్మీ బీలు నాయక్. అధికార కాంగ్రెస్ పార్టీ ఎస్టీ నాయకులు లావుడియా వీరన్న నాయక్. వారి పేర్లను మీద మరియు కుటుంబ సభ్యుల పేర్ల మీద వారి బినామీ పేర్ల మీద. తప్పుడు పత్రాలు సృష్టించి అప్పుడున్న అధికారులతో కుమ్మక్కై పట్టాలు మార్పిడి చేసుకున్నారు గత ప్రభుత్వంలో చాలాసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్న విని విననట్టు పట్టించుకోలేదు. ప్రజల భూమిని ప్రజలకే దక్కే విధంగా స్థానిక అక్కన్నపేట తాసిల్దార్ వెంటనే పైవార్ల పేర్ల మీద ఉన్న భూమిని రద్దుచేసి వారిపై చట్టరీత్య చర్య తీసుకుని ప్రజల భూమిని ప్రజలకు పంచే విధంగా కృషి చేయాలని అన్నారు లేనియెడల సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు పెద్ద తండా ప్రజలు మరియు మోత్కులపల్లి గ్రామ ప్రజలు అందరం కలిసి రాబోయే రోజుల్లో హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, గారికి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు గూగుల్ తిరుపతి నాయక్ బిజెపి సిద్దిపేట జిల్లా మోర్చా అధ్యక్షుడు తిరుపతి నాయక్ లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గూగుల్ రాజు నాయక్ గ్రామ పెద్దలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారువ.

# ఉపాధ్యాయుల శిక్షణతోనే నాణ్యమైన విద్య సాధ్యం ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే20(ప్రుదయం ప్రతినిధి): పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు దమ్మపేట మండలం పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందిఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన విద్యా విధానం ( NEP -2020)కు అనుగుణంగా బోధనా విధానాల్లో మార్పులుమౌలిక విద్యార్హతలపై దృష్టివిద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్రటెక్నాలజీ ఆధారిత బోధన పద్ధతుల అవగాహనఈ శిక్షణలో మండల ఎంఈఓ కీసర లక్ష్మి గారితో పాటు వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు పునరావృతం కావాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచించారు...



# పేర పళ్ల లో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

## 2.50 లక్షల చెక్కును అందజేసిన రాజకుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ మే20(ప్రుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా పేరపళ్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా పేరపళ్ల గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు గాను రూ.2.50 లక్షల చెక్కును మంగళవారం ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు హైదరాబాదులోని ఫౌండేషన్ కార్యాలయంలో రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గతంలో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు తమను కలిసి విన్నవించారని, వారి విజ్ఞప్తి మేరకు ఛత్రపతి శివాజీ విగ్రహానికి అయ్యే రూ.2.50లక్షలను పూర్తిగా తామే భరిస్తూ విగ్రహాన్ని ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుంటి సాయికుమార్, కుంటిపాప ఆంజనేయులు, బేత్మీ నరేష్, చాకలి ఆంజనేయులు, నీరటి బాలరాజు, ఎల్లంగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్ కుమార్ రెడ్డి సేవలు మరువలేనివి..

సాయికుమార్ నారాయణపేట జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేరపళ్ల ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాయికుమార్ కొనియాడారు. పేరపళ్ల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని రాజ్ కుమార్ రెడ్డిని కోరిన వెంటనే ఆయన సహృదయంతో స్పందిస్తూ చత్రపతి శివాజీ విగ్రహానికి అయ్యే రూ.2.50 లక్షలను చెక్కు రూపంలో అందజేయడం అభినందనీయమని అన్నారు. భీష్మ రాజ్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించి ప్రజల ఆదరణ పొందాలని ఆయన కోరారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# సరస్వతీ పుష్కరాలలో పుణ్య స్నానాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ సమీక్షించారు




జయశంకర్ భూపాలపల్లి మే 20(ప్రుదయం ప్రతినిధి) కాలేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలలోపుణ్య స్నానాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే మంగళవారం సమీక్షించారు సరస్వతి ఘాట్, తాత్కాలిక బస్ స్టాండ్, వైద్య కేంద్రాలు మరియు త్రివేణి సంగమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి, ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరస్వతి ఘాట్ వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి శుభ్రతను కొనసాగించాలని డిపిఓను ఆదేశించారు.

భక్తుల సౌకర్యార్థం ఘాట్ పరిసర ప్రాంతాల్లో బ్యాటరీ వాహనాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. తాత్కాలిక బస్ స్టాండ్ ప్రాంతంలో అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే భక్తుల కోసం షటిల్ బస్సులు, మహిళల కోసం ప్రత్యేక షీ రూములు ఏర్పాటు చేశామని, చలి వేంద్రాలు పెంచాలని సూచించారు. త్రివేణి సంగమం వద్ద ఏర్పాట్లు బోటు సౌకర్యాలపైనా సమీక్ష చేసి, భద్రతా చర్యలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు.

ప్రభుత్వ యంత్రాంగం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. అనతరం బోటులో ప్రయాణించి త్రివేణి సంగమంలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన బారికేడింగ్, గజ ఈత గాళ్ళు, బోట్లు, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలు పరిశీలించారు. 40 మంది గజ ఈతగాళ్ళు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు బారి కేడింగ్ దాటి వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. త్రివేణి సంగమంలో భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే పుష్కర స్నానాలు ఆచరించాలని, బారి కేడింగ్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్య శాఖ అధికారి విజయ కుమార్, ఎడిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట, మే20(ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట విశాల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతులమీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పచ్చిరొట్ట పైరు సాగుచేసి భూమిలో సేంద్రియపదార్థం పెంచేందుకు ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాలను ఇస్తుంది. వ్యవసాయ శాఖ ద్వారా యాభై శాతం రాయితీపై జీలుగ మరియు జనుము విత్తనాలు అందుబాటులోఉన్నాయి. అని వ్యవసాయ అధికారులు తెలియజేశారు అదేవిధంగారైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం కాపీ టు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పర్మిట్ పొంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు భాగం చెల్లించి విత్తనాలు తీసుకోవచ్చు. అని ఎవరు తెలియజేశారుజీలుగ విత్తనాలు కిలోకి రాయితీ రూ. 71.25 పైసలు చొప్పున మరియు జనుము విత్తనాలు రాయితీ రూ. 62.75పైసలు చొప్పున వర్తిస్తుంది. ఈ కార్యకమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ విశాల సంఘం అధ్యక్షులు రాఘవరావు, వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, కొయ్యల అచ్యుతరావు, ఎర్ర వసంతరావు, పగడాల రాంబాబు, అశ్వారావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్ కుమార్, అనుబాబు, కేశవ రావు, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పై రైడ్,సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్




మధిర మే20(ప్రుదయం ప్రతినిధి): మధిర మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యములో పట్టణంలోని అన్ని హొటల్ లపై, బేకరిలలో ఫుడ్ క్వాలిటీ చెక్ చేయడం జరిగింది. దుకాణలపై ప్లాస్టిక్ రైడ్ చేసి ప్లాస్టిక్ అమ్ముతున్న,

వాడుతున్న షాప్ యజమానులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన తెలిపి ప్లాస్టిక్ కవర్ లు వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ కవర్ లు అమ్మినా, వాడినా, ఉపయోగించిన పట్టణ ప్రజలు దుకాణం దారులు ప్లాస్టిక్ వాడిన అమ్మిన వారిపై పెద్దమొత్తంలో జరిమానా విధించబడుతుందని తెలిపారు.

ప్లాస్టిక్ పై ప్రతి రోజు రైడ్ చేయబడును అని మునిసిపల్ కమిషనర్ తెలిపినారు. ఈ రైడ్ లో మధిర మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లవరంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



మధిర మే 20 (ప్రుదయం ప్రతినిధి) వ్యవసాయ పరిశోధనా స్థానం మధిర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మల్లవరం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి భరత్ శాస్త్రవేత్త మాట్లాడుతూ పచ్చి రొట్ట పంటలను వేసుకోవడం మరియు పంట అవశేషాలని భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రీయ కర్బనం శాతాన్ని పెంచుకుంటూ యూరియా మోతాదు తగ్గించి సాగు ఖర్చు తగ్గించడంలో తద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. వానాకాలంలో వరి పంట వేసుకొని యాసంగిలో అపరా మరియు నూనె గింజల పంటలు వేసుకోవడం ద్వారా ఎరువులను మరియు నీటిని ఆదా చేసుకోవడం వలన సుస్థిర ఆదాయ పొందవచ్చు అన్నారు. వరి సాగులో తడి పొడి విధానం, మెట్ట వరి సాగు విధానం అవలంబించడం ద్వారా వాతావరణంలో హాని కలిగించే వాయువులు విడుదల తగ్గించుకోవచ్చు అన్నారు. కే సాయి దీక్షిత్ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తనం కొనుగోలు చేసినరసీదులుని భద్రపరచుకోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చు అన్నారు. జీలుగు విత్తనాలు సబ్సిడీ మీద అందుబాటులో ఉన్నాయి వీటిని పచ్చిరొట్ట వేసే రైతులు వినియోగించుకోవచ్చు అన్నారు. ఏ విష్ణు ఉద్యాన అధికారి మాట్లాడుతూ పండ్లతోటలు కూరగాయలు పంటలకు సబ్సిడీ మీద డ్రిప్ ప్రభుత్వం ఇస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రఘు మరియు మల్లవరం గ్రామ రైతులు పాల్గొన్నారు

# పేలిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

మంచిర్యాల, మే20(ప్రుదయం ప్రతినిధి): మందమర్రి మునిసిపాలిటీ రైల్వే స్టేషన్ రోడ్డు వీరబ్రహ్మం గుడి దగ్గర పేలిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని ఎండల తీవ్రత కారణంగా ట్రాన్స్ఫార్మర్ పేలి ఉంటుందని మంగళవారం తెలిపారు.

# కవ్వాల్ లో పశువులకు గాలికుంటు టీకాలు

చెన్నూరు,మే20(ప్రుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో బుధవారం పశువుల డాక్టర్లు వస్తున్నారని సెక్రెటరీ విశ్వ మంగళవారం తెలిపారు. గ్రామంలోని పశువులకు గాలికుంటు టీకాలు వేసిన తర్వాతనే పశువులను బయటకు పంపాలని రైతులకు, ప్రజలకు సూచించారు. ఉదయం 5: 30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

మక్తల్, మే20(ప్రుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగ్ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయుసి జిల్లా కోశాధికారి రాజు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగ మంగళవారం అమరచింత మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

కార్మికులు ఏళ్లుగా పోరాటం చేసి సాధించిన చట్టాలను రద్దు చేసి కోడ్ లను తీసుకొని రావడం సరైంది కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగు కాలువలు, చెత్త

ఆసిఫాబాద్, మే20(ప్రుదయం ప్రతినిధి): నార్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ముస్లిం వాడలో ఉన్న మురుగు కాలువలో చెత్త పూర్తిగా నిండిపోయింది.

ఈ సందర్భంగా కాలువలో నిల్వ ఉన్న చెత్త రోడ్డుపై దర్శనమివ్వడంతో స్థానికులు వాపోయారు. దీంతో వేసవికాలంలో ప్రజలకు వివిధ వ్యాధులు సోకితే బాధ్యత ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని స్థానికులు కోరారు.

## పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని సన్మానించిన పరకాల పాత్రికేయులు.



పరకాల మే 20 (వుదయం ప్రతినిధి ):పరకాల ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ వాడికారి శివాజీని, కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన ఎరువులు పురుగు మందులు పెస్టిసైడ్స్ సిడ్స్ డీలర్ల అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరకాల పాత్రికేయులు కలిసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పాత్రికేయులు వుదయం దినపత్రిక ప్రతినిధి రాజు, ఘంటారావం పత్రిక రవీందర్ జీ, నేడు పత్రిక సందీప్, నేటిదాత్రి పత్రిక అంబేద్కర్, బెస్ట్ వాయిస్ పత్రిక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుడు గుండా వెంకటేశ్వర రెడ్డి అరెస్టు



మధిర మే 20 (వుదయం ప్రతినిధి) ఆన్ లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి, ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వద్ద కేర్ టేకర్ గా ఉద్యోగంలో చేరి, అతనికే తెలియకుండా అతని అకౌంట్ నుండి సుమారు 11.49 లక్షలు బెట్టింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలిసులు అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ గారు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మధిర మండలంలోని, నిదానపురం గ్రామానికి చెందిన 20 సంరాల గుండా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ఖమ్మంలోని ఖమ్మం హెూమ్ కేర్ సర్వీస్ లో కేర్ టేకర్గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి గత నాలుగైదు సం. నుండి ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఇందులో భాగంగా గత మార్చిలో ఇతను ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన గాదె కేశవరావు దగ్గర కేర్ టేకర్గా ఉద్యగంలో చేరాడు. నేరస్థుడు అయిన వెంకటేశ్వర్ రెడ్డి ఆన్ లైన్ బెట్టింగ్కి వ్యసనపరుడై అతని యజమాని దగ్గర కేర్ టేకర్గా ఉంటూనే, అతనికి తెలియకుండా అతని ఫోన్ లోని గూగుల్ పే ద్వారా బెట్టింగ్ ఆప్ లలోకి డబ్బులు డిపాజిట్ చేసి, బెట్టింగ్ కు పాల్పడేవాడు. మార్చిలో సుమారు రెండువారాలు వరుసగా సుమారు 11.49 లక్షల డిపాజిట్ చేసి, ఆన్లైన్ బెట్టింగ్ ఆడాడు. ఎవరికి అనుమానం రాకుండా గూగుల్ పే హిస్టరిని మరియు జి మేల్ హిస్టరిని డెలీట్ చేశాడు. యజమాని కేశవరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా నేరస్థుడుని గుర్తించి, విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడుని ఖమ్మం సైబర్ క్రైం కోర్ట్ లో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ని, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలిసు స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి. అభినందించారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ వేడుకలు..





రామకృష్ణాపూర్/మే 20(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలో అభయాంజనేయ స్వామి 19 వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పలు కాలనీల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా జూనియర్ ఎన్టిఆర్ జన్మదిన వేడుకలు.



పరకాల మే 20 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్)జన్మదినాన్ని పురస్కరించుకుని దాసరి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.అనంతరం రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ అశోక్,దాసరి విష్ణు,ప్రణయ్,నవీన్,అఖిల్,మోహన్,పవన్,సుమంత్,కిరణ్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో పీజీ పరీక్షలను పరిశీలించిన కేయూ విసి!



హనుమకొండ, మే 20(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎం ఏ ఎం కం ఎం ఎస్ సి (పీజీ) నాలుగవ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమైనాయి. ఈ పరీక్షలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో పరీక్షలను సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. పరీక్షల పరిశీలించిన వారిలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సౌజన్య తదితరులు ఉన్నారు.

## ప్రతి రోజు సరస్వతి నవరత్నమాల హారతి ప్రత్యక్ష ప్రసారం

జయశంకర్ భూపాలపల్లి మే 20(వుదయం ప్రతినిధి)పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి మంగళవారం నుండి ప్రత్యక్ష ప్రసారం... జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి నిర్వహిస్తున్న సరస్వతి నవరత్నమాల హారతి ఘట్టాన్ని భక్తులు వీక్షించడానికి అనువుగా మంగళవారం నుండి ప్రతీ రోజూ ప్రత్యక్ష ప్రసారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ప్రతీ రోజు సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతిని ఇవ్వడానికి, కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితులను ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది ప్రత్యేక హారతులను కాశీ పండితులు ఇవ్వనున్నారు సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు ఉంటాయి అన్నారు దానిలో భాగంగా ఓంకార హారతి.సర్వ దోష నివారిణినాగ హారతి సర్పదోషాన్ని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది.పంచ హారతి – దీర్ఘాయుష్షుకు,సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది.చంద్ర హారతి – పాడి పంటలను, మన: శాంతినిస్తుంది.నంది హారతి – ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది.సింహ హారతి నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది.కుంభ హారతి సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది.నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుందనిఈ హారతులన్నీ ప్రత్యేక ప్రసారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు

## ఉపాధ్యాయ శిక్షణా తరగతులను ప్రారంభించిన మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్



మధిర మే 20 (వుదయం ప్రతినిధి) ప్రాథమిక విద్యారంగ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో భాగంగా ఈ నెల 20 నుండి 24 వరకు మధిర మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణా తరగతులను స్థానిక %జూా% పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొని శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్స్ గా ఎండి. జమీర్, ఎండి.రఫీ జె. విశ్వనాథం ,పిల్లి నరసింహారావు ఎస్.కె. హసీనా, డి. మహేంద్ర కుమార్, ఎండి. మహమ్మద్, వివిఎన్ రాజు వ్యవహరిస్తున్నారు.

## రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

### అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రన్న




రాయపర్తి మే 20 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతాంగం యొక్క సంక్షేమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పాయం చంద్రన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ డివిజన్ ప్రథమ మహాసభ మైదం పాణి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాయం చంద్రన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని సరైన సమయానికి కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా రాష్ట్ర రైతాంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, నకిలీ ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, వర్షాకాలం ప్రారంభంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జులై 29న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులతో పాటు రైతు, కూలీలు క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, వరంగల్ డివిజన్ అధ్యక్షులు అర్షం సుధాకర్, జిల్లా నాయకులు సాబిరికానీ మోహన్, మురళి ,కొమురెల్లి, రాజు, గబ్బెట దేవేందర్, వెంకన్న, యాకయ్య, ఐలన్న, శ్రీనివాస్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రాముని జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాలు



(గద్వాల మే 20 వుదయం ప్రతినిధి) మంగళవారం రోజు గద్వాల నియోజకవర్గం లోని ఎన్టీఆర్ ఫ్యాన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్ ఆధ్వర్యంలో మా నందమూరి తారక రామారావుకి జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరి 200 మంది డెలివరీ పేషెంట్స్కు పండ్లు మజ్జిగ అందించడం జరిగింది హాస్పటల్లో రక్తం కొరత ఉందని తెలుసుకొని పలువురు ఎన్టీఆర్ సభ్యులు, రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో .డాక్టర్. పి. ఇందిరా సూపర్డెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ నవీన్ క్రాంతి. అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొనడం జరిగింది జిల్లా అధ్యక్షులు చిరు ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమానులు అంటే అభిమానంలో కేవలం బ్యానర్లు ఫ్లెక్సీలు, పబ్లిసిటీలు కాదు ప్రజాసేవకు పేద ప్రజలకు అండగా నిలిచే విధంగా ఎన్టీఆర్ అభిమానులు ఈ విధంగా గద్వాలలో ఎన్టీఆర్ పేరు మీద అనేకమైన సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అదేవిధంగా భవిష్యత్తులో జోగులాంబ గద్వాల జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రతి ఒక్క ఎన్టీఆర్ అభిమానికి అండగా ఉంటామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ వీరేష్ సుభాన్ టౌన్ ప్రెసిడెంట్ రమేష్ నవీన్ ఈశ్వర్ పరుష దిలీప్ పరశురాముడు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం



లక్షెట్టిపేట, మే 20 (వుదయం ప్రతినిధి): ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయి శిక్షణ తరగతులను మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంను మండల విద్యాధికారి శైలజ మంగళవారం జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయుల యొక్క బోధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం కోసం బడి ప్రారంభానికి ముందే ఇటువంటి శిక్షణ ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులలో నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు అన్నారు. విద్యార్థులకు నాణ్యత కూడిన గుణాత్మక విద్యను అందించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసర్స్ పర్సన్స్ పింగిలి వేణుగోపాల్, బండ శ్రీనివాస్ నస్పూరి తిరుపతి జంబోజి తిరుపతి, నరేందుల శ్రీనివాస్, బుర్ర గిరిధర్, బండ రవీందర్,చంద్రశేఖర్, ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ సిక్స్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ రహీం కి జన్మదిన శుభాకాంక్షలు



గద్వాల మే 20 వుదయం ప్రతినిధి) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిక్స్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ రహీంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోటి రిపోర్టర్ గద్వాల రామాంజనేయులు జోగులాంబ గద్వాల జిల్లా బి ఆర్ కే న్యూస్ ఛానల్ సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మంచి మనసు చెరగని చిరునవ్వు ఆయన సొంతమన్నారు కల్లాకపటం తెలియని వ్యక్తిత్వం కల్మషం లేని ఆదరణ చెడు తలంపు ఎరుగని మనస్తత్వం ఆయనదన్నారు ప్రేమాభిమానాలు కురిపించే నైజం ఆయన సొంతం ఇవన్నీ కలబోసే ఏకైక వ్యక్తిత్వం కలిగిన సిక్స్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ ఆత్మీయ సోదరుడు రహీంకి జన్మదిన శుభాకాంక్షలు ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం అందిస్తూ సాయం కోరిన వారికి చేయూతనిస్తూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తూ కల్మషంలేని చిరునవ్వుతో పసిపాప లాంటి మనస్తత్వంతో అందరినీ కలుపుకొని పోతూ అన్నివేళలా కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల సమస్యల పై పోరాటం చేయడానికి సైతం వెనకడుగు వేయకుండా రాజీ లేని పోరాటం చేస్తూ ప్రతిరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల మనసుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న సిక్స్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ రహీం కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలఅందరి ఆశీస్సులతో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తోటి రిపోర్టర్ గద్వాల బి ఆర్ కే న్యూస్ ఛానల్ రిపోర్టర్ రామాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల హక్కుల చట్టాలపై అవగాహన.

### సఖి సెంటర్ వరంగల్ ఆధ్వర్యంలో.



ఖానాపురం మే20(వుదయం ప్రతినిధి): మండలంలోని మంగళవారిపేట గ్రామంలో వివో మహాసభ సమావేశం నందు మహిళా సంఘాల సభ్యులకు మహిళా హక్కుల చట్టాలపై సఖి సెంటర్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు సఖి సెంటర్ కేర్ వర్కర్స్ తిరుమల స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని మహిళలకు పిల్లలకు అందించే పాలు సేవలను వివరిస్తూ మహిళల బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను ఏర్పాటు చేశాయని తెలుపుతూ, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే వెంటనే సహాయం పొందవచ్చునని తెలుపుతూ, వృద్ధులకు సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా సహాయం పొందవచ్చునని తెలుపుతూ, పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098 ఫోన్ చెయ్యాలని సమస్య సాల్వ్ అయ్యే మార్గం సంబంధిత శాఖ వారు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షిత, మౌనిక,మహిళా సంఘం సిఏలు సరోజన, సునీత సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా హనుమాన్ పల్లకి సేవ

ఆదిలాబాద్, మే20(వుదయం ప్రతినిధి):ఆదిలాబాద్ రూరల్ మండలం పొచ్చెర గ్రామంలో మంగళవారం హనుమాన్ పల్లకి సేవ కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని పూలతో అలంకరించి, ఉత్సవ విగ్రహాన్ని స్థానిక హనుమాన్ ఆలయం నుంచి గ్రామంలోని పలు వీధుల గుండా పల్లకి ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. దీనితో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గురుస్వామి అశోక్, హనుమాన్ దీక్ష పరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

దేవరకొండ, మే20(వుదయం ప్రతినిధి): దేవరకొండ పురపాలికను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి, సిరాజ్ ఖాన్ తదితర నేతలు పాల్గొన్నారు

## ఈనెల 30న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

మానకొండూరు, మే20(వుదయం ప్రతినిధి):గొల్లపల్లి మండల పరిధిలోని శ్రీరాముల పల్లె గ్రామంలో ఈనెల 30 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకి రావాలని గొల్లపెల్లి ఎస్సై చిర్ర సతీష్ కి మంగళవారం అంబేద్కర్ సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పెద్దలు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, మతోన్మాద విధానాలు విడనాడాలి

మంథని, మే20(వుదయం ప్రతినిధి): బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలు విడనాడాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్లకార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. పహెల్గంలో ఉగ్రవాదుల హత్యాకాండ, కాశ్మీర్ లో పరిస్థితులు, మన దేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణంలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్త సమ్మెను జూలై 9కి వాయిదా వేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. ద్యను అందించేందుకు, శిక్షణ కార్యక్రమాలు పునరావృతం కావాలని అన్నారు.

## బొజ్జ నాయక్ 10వేలు ఆర్థిక సహాయం చేసిన SRR ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 20 (వుదయం ప్రతినిధి ): మండలం జెతురాం తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ భోజ్య నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు తక్షణమే స్పందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, జెతురం తండా ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

నిజాంసాగర్ మే 20 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన కమ్మరి కథ లచ్చయ్యకు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రపు వెంకటేశం ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మరి కథ లచ్చయ్య గతంలో సీఎం సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ద్వారా మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని గుర్రపు వెంకటేశం పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుర్రపు శ్రీనివాస్ పటేల్, రాజం గంగారం, చీకోటి జగన్, కాసిం, బాలయ్య, కిష్టయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి

### మండల ప్రత్యేక అధికారిని ప్రమీల



నిజాంసాగర్ మే 20 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలా చదవ చూపాలని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల అన్నారు. ఆమె అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయములో మండలంలోని పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. చేయడం జరిగింది ఇందులో భాగంగా గ్రామాలలో సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో రెండు రోజులలో ముగ్గులు పోయించాలని, నిర్మాణం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పైన ఉపాధి హామీ పనుల పై మాట్లాడారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. గంగాధర్, నిజాంసాగర్ మండలములోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ స్వామికి అభిషేకాం



ఖానాపురం మే20(వుదయం ప్రతినిధి): . మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలోని హనుమాన్ స్వాములు హనుమాన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో పంచలోవ హనుమాన్ విగ్రహానికి ఘనంగా అభిషేకాం చేశారు. అనంతరం హనుమాన్ స్వాములకు తూటి కోటిప్రభావతి, బండి వీరేష్ రాజశ్రీ దంపతులు స్వాములకు బిక్ష ఏర్పాటుచేసి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని హనుమాన్ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందుల గురిచేస్తున్న చెన్నారావుపేట సొసైటీ కొనుగోలు దారులు.

ఖానాపురం మే20(వుదయం ప్రతినిధి): ఖానాపురం మండలంలోని చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు రాగంపేట, కొత్తూరు,రంగాపురం గ్రామాల్లోని కొనుగోలు సెంటర్లలోని కొనుగోలు దారులు రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నట్లు కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ కొత్తూరు గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలోనీ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని కొనుగోలు ఇన్చార్జి కింద పని చేసే గుమస్త రైతులకు బస్తాలు ఇవ్వడంలో గాని కాంటాలు నిర్వహించడంలో గాని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు పరువు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయమై జిల్లా కోపరేటివ్ అధికారులకు సొసైటీ సిఈవో చిట్టెం రవి దృష్టికి తీసుకువెళ్లినట్టు వారు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై తక్షణమే చర్య తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు.

# గిరిజన జాతి ముద్దుబిడ్డ కామ్రేడ్ నానునాయక్ ఆశయాలను కొనసాగిద్దాం..

### జయరాంతండాలో ఘనంగా అమరజీవి కామ్రేడ్ గుగులోతు నాను నాయక్ నాలుగో వర్ధంతి సభ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి మే 20 (వుదయం ప్రతినిధి):మండలంలో జయరాం తండాలో కామ్రేడ్ మంద రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ గుగులోతు నానునాయక్ ఆశయ సాధనే ధ్యేయం గా సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ కోరారు. మండలంలోని జయరాంతండా (ఎస్) లో నాను నాయక్ నాలుగో వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నానునాయక్ విగ్రహానికి అశోక్ ఓంకార్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం నానునాయక్ పోరాడినట్టు తెలిపారు.నానునాయక్ ఆశయ సాధనకు పోరాడతామని నానునాయక్ గిరిజన పేద కుటుంబంలో పుట్టి ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపించాడని తెలిపారు. నాను నాయక్ మృతి బహుజన ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు. మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లోనడుస్తూ ప్రజాఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడని గుర్తు చేశారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడిగా ఉద్యమాలు నిర్మించాడని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పుట్టి పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాడని కామ్రేడ్ నాను గారు తమ తండాకు కావాలని ప్రజలను కూడా కట్టి తన సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణం చేశాడని అన్నారు. అలాంటి కమ్యూనిస్టు నాయకుడు ఈ ప్రాంతంలో మళ్లీ ఎవరు పుట్టరు అని కొనియాడారు. కామ్రేడ్ నాను నాయక్ ఆశయాలను కొనసాగించాలని ఈ ప్రాంతంలో మళ్లీ ఎర్రజెండా ఎగరాలని అన్నారు. నేటి యువతరానికి నాను నాయక్ స్ఫూర్తి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా సుధీర్ రెడ్డి ,కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దార రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దం నాగార్జున, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కర్ర రాజిరెడ్డి, సావిత్రి, మంద రవి, జిల్లా కమిటీ సభ్యులకు గుగులోతు అరుణ్ నాయక్, కాయిత వెంకన్న, బత్తిని కుమారస్వామి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె విధానంలో అధిక దిగుబడులు

### రైతులు జిలుగులు సద్వినియోగం చేసుకోవాలి

### ఏ ఎం సి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి మే 20 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన జీలుగు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేయు కార్యక్రమంలో అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుఈదులకంటి రవీందర్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్,వర్ధన్నపేట ఏఎంసీ డైరెక్టర్ కాజమియా,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరికొండ కృష్ణారెడ్డి మాట్లాడుతూతెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, విత్తనాలను రైతులు వినియోగించుకోనీ భూసారంపెంచుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి రైతులు అధిక దిగబడులు సాధించాలని సూచించారు,రైతులు ఏ పంటలుఅయితేఅధికగిట్టుబాటు ధరవస్తుందోవాటిపైదృష్టిసారించాలని,రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రజాప్రభుత్వంఆదుకుంటుందని,దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని, భూభారతి కొత్త పోర్టల్ చట్టంతో రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించిందని అన్నారు, పంటల మార్పిడి విధానంతో భూస్తారం పెరుగుతుందని,పచ్చి గొట్ట విత్తనాలైన జిలుగులు వంటి సహజ సేంద్రియ భూసార విధానాలపై రైతుల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధికారులు,మండల నాయకులుఐరేడ్డిఎల్లారెడ్డి,ఈదులకంటి మహిపాల్ రెడ్డి, బాన్నా నాయక్, నేతావత్ వీరు నాయక్, స్థానికనాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలి



గద్వాల మే 20 (వుదయం ప్రతినిధి) అసంఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గద్వాల్ మండలంలోని మదనపల్లి గ్రామంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో అసంఘటిత రంగంలోని కార్మికుల కొరకు ఉద్దేశించిన చట్టపరమైన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసంఘటిత కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు .అసంఘటిత రంగ కార్మికులు అంటే ప్రభుత్వంతో అధికారికంగా నమోదు కాని వ్యాపారాలో పని చేసే వ్యక్తులు, తరచుగా చట్టపరమైన,నియంత్రణ చట్టానికి వెలుపల పని చేస్తారు. ఈ రంగం చిన్న వ్యాపారాలు నుండి ఇంటి ఆధారత పని వరకు విస్తృత శ్రేణి కార్యకలాపాలను కలిగి ఉంటుంది. ఎక్కువ మంది శ్రామిక శక్తిని కలిగి ఉంటుందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులు తరచుగా తక్కువ వేతనాలు సామాజిక భద్రత లేకపోవడం,క్రమ రహిత ఉపాధి వంటి సమస్యలను కలిగి ఉంటుంది. కార్మికులందరూ లేబర్ కార్డు,ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం యొక్క సదుపాయాలని వినియోగించుకోవచ్చు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రం ఉపయోగించుకోవాలన్నారు. వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ వి. రాజేందర్,బి. శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి.!

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం

హనుమకొండ, మే 20(వుదయం జిల్లా ప్రతినిధి) : వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ. 7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటివరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి, పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకులవారీగా అందించిన రుణాలు, ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక, తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు.

సమీక్ష సమావేశం అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వార్షిక ఋణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలన్నారు. జిల్లా ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మేన శ్రీను మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, నాభార్డ్ ఏజిఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ.తానియా, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఇందిరమ్మ ఇల్లు

పటాన్‌చెరు, మే20(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించారు.

ఈ మోడల్ హౌస్ను వేదన్ ఇన్ఫ్రా, ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ తరపున నిర్మిస్తున్నామని వ్యవస్థాపక సీఈవో మల్లికార్జున రావు పేర్కొన్నారు. తెలంగాణలో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాకు ఆరు మోడల్ ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించాలి

సంగారెడ్డి, మే20(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూడాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి అన్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అభ్యాసన సామర్థ్యం పెంచేందుకు శిక్షణ

### : ఎంఈఓ విజయ్ కుమార్



జన్నారం, మే 20(వుదయం విలేకరి) విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచడానికి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కోర్సు, డైరెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జన్నారంలోని బాలికల జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పిట్టల రాజారావు, జాజాల శ్రీనివాస్, సాత్పది నర్సయ్య, శెట్టిపల్లి వామన్ కుమార్, కస్తూరి శ్రీకాంత్,పబ్బ శ్రీధర్,సీమల శ్రీనివాస్ శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



లక్షెట్టిపేట, మే 20 (వుదయం ప్రతినిధి): పేదింటి కలను సహకారం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం 5వ వార్డు, 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, ఐదవ వార్డ్ అధ్యక్షులు నవాబ్ ఖాన్, రియాజ్, గరిసె రవీందర్, అమీర్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిస్కారం కొరకై రెవెన్యూ మంత్రి పొంగులేటి ని కలిసిన బానోతు భాస్కర్ నాయక్



హుస్నాబాద్ మే20(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వస్తున్నారు అని తెలుసుకొని ముందుగానే ఇక్కడి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కి అక్కన్నపేట మండల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని బానోతు భాస్కర్ నాయక్ ex ఎంపీటీసీ కోరిక మేరకు అప్పటికి అప్పుడే స్థానిక హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన లెటర్ ప్యాడ్ మీద నా నియోజకవర్గంలో ప్రత్యేకంగా కపూర్ నాయక్ తండ నందారం మల్చేరు తండా సీలింగ్ సమస్యతో ఎన్నో రోజుల నుండి ఇబ్బందులు గురి అవుతున్నారు కావున మీరు ప్రత్యేకంగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ బానోత్ భాస్కర్ నాయక్ తో దగ్గరుండి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రాత పూర్వకంగా విన్నవించారుదీనికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సానుకూలంగా స్పందించి భూ సమస్యలు తప్పకుండ పరిష్కరిస్తామన్నారు మంత్రి పొంగులేటిని కలిసిన వారిలోభాస్కర్ నాయక్, చిత్తారి రవీందర్, నర్సాగౌడ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నిఘా నీడలో కాళేశ్వరం సాంకేతికత సహాయంతో నిరంతర నిఘా



జయశంకర్ భూపాలపల్లి మే 20(వుదయం ప్రతినిధి)సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాళేశ్వర%శీ%లో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. పుష్కరాలు జరిగే ప్రధాన ప్రాంతాలతో పాటు కాళేశ్వరం వచ్చే వివిధ రహదారుల్లో, దేవాలయం, పుష్కర ఘాట్లు, పార్కింగ్ ఏరియాల్లో 220 సీసీ కెమెరాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బిగించారు. భద్రత కోసం ఐదు డ్రోన్ కెమెరాను వాడుతున్నారు. వీటన్నింటిని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు, అక్కడి నుంచి రాష్ట్ర పోలీసు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధాని%శీ%చారు. కాళేశ్వరం పీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూడు షిఫ్టులో పోలీసులు పనిచేస్తున్నారు. దీంతో పుష్కరాల్లో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు క్షణాల్లో తెలిసిపోతుంది, సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తుల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వాడుకుంటూ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మంగళవారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ పూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి సమాచారం

నాగార్జునసాగర్, మే20(వుదయం ప్రతినిధి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారాన్ని ప్రాజెక్టు అధికారులు మంగళవారం వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 512.70 అడుగులుగా ఉంది. కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జలాశయానికి ఇన్ఫ్లో 0 ఉండగా, అవుట్ఫ్లో 450 క్యూసెక్కులుగా ఉంది.

# కార్మిక రైతు ప్రజలకు నష్టం కలిగించే విధానాలు కేంద్రం మానుకోవాలి






నారాయణపేట టౌన్ మే20(వుదయం ప్రతినిధి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని ముఖ్యంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళ వారం నిరసన కార్యక్రమం చేపట్టారు. టియుసిఐ జిల్లా కార్యదర్శి నరసింహ అధ్యక్షత వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, ఏఐయుపికేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాల ఆధ్వర్యంలో మే 20న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అయితే పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్య వలన దేశంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న పరిస్థితి వల్ల సమ్మెను జూలై 9 కి వాయిదా వేసుకుని నేడు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె ఉంటుందని తెలిపారు .స్వాతంత్రానికి పూర్వం నుండే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నూతనంగా యజమానులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నదని ఇవే కనుక అమలు అయితే కార్మికులు కట్టు బానిసత్వం లోకి నెట్టేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం ,ఉద్యోగ భద్రత సంఘటితపు హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు తదితర కార్మిక హక్కులని కాలరాసాయని ఈ కార్మిక కోడ్లని ఆందోళన వ్యక్తం చేశారు. యజమానులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తయారు చేసిన ఈ నాలుగు కార్మి కోడ్ లూ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులు ఆర్పీలు, అంగన్వాడి ,మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ప్రమాద బీమా పెన్షన్ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు .

శ్రమకు తగ్గ ఫలితం అందివ్వడంలో పాలకులకు మనసు ఒప్పడం లేదని కార్పొరేట్ కంపెనీలకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. ఆదాని అంబానీ తదితర పారిశ్రామికవేత్తల ఆస్తులు పెరిగిపోతున్నాయని అన్నారు. పెట్టుబడుదారుల కోసం కార్మిక వర్గాన్ని బలి చేయెుద్దని హితవుపలికారు.

దేశానికి అన్నం పెట్టే అన్నదాతను బడా కంపెనీలకు అబ్బ చెప్పే విధానాన్ని మానుకోవాలన్నారు. రైతుని రుణ విముక్తిని చేయాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని అప్పుడే రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న ఊళ్లో ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలకు పెంచి సంవత్సరంలో 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకె ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, జిల్లా నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య ఏఐయుకేఎస్ మండల అధ్యక్షులు నారాయణ, మండల కార్యదర్శి బాలకృష్ణ, మండల నాయకులు సాయిలు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ, కేశవులు, టి యు సి ఐ జిల్లా నాయకులు డి నరసింహ, అశోక్,మెప్మా అర్పిల జిల్లా అధ్యక్షులు సౌభాగ్య,నాయకులు లక్ష్మి,నాగేంద్రమ్మ,గౌనియా,ఆశా యూనియన్ నాయకులు వైశాలి,మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జ్యోతి,సత్యమ్మ,తదితరులు పటు 70 మంది కార్మికులు రైతులు కూలీలు పాల్గొన్నారు.

# ఆలయ 33 వ వార్షికోత్సవ వేడుకలు...

## సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు





కోరుట్ల మే 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయి రామా దేవాలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయిరామ దేవాలయ 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వివిధ కార్యక్రమాలను అత్యంత కనుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు విజేత దంపతులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ సాయినాథ నీ కృపాకటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయినాధుని 33వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో అర్చకులు శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇట్టి కార్యక్రమాలలో దేవాలయ అర్చక సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ సాయినాథుని కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు విజేత దంపతుల తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నాయకులు ఆడెపు మధు ఎంబేరి నాగభూషణం నేమూరి భూమయ్య కోటగిరి నాగభూషణం కిరణ్ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య తెడ్డు విజయ్ ఆలయ కార్య నిర్వహణ అధికారికి కే కాంతారెడ్డి రంజిత్ ఆలయ అర్చకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి... 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి...

మెట్ పల్లి మే 20 (వుదయం విలేఖరి) మెట్పల్లి ఏఐటియుసి ఐఎఫ్టియు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేశవ్యాప్త సమ్మె వాయిదా పడినందుకు అన్ని కార్మిక సంఘాల తీర్థమేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మికులు హమాలీ కార్మికులు బీడీ కార్మికులు రైతు కూలీలతో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్ చింతా భూమేశ్వర్ లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మికుల కున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేసినారు 8 గంటల పని దినాలను కాకుండా రోజుకు 12 గంటలు పని చేయాలని కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు వస్తారు పలుకుతుంది దీనివలన కార్మికుల ku నష్టం జరుగుతుందన్నారు దేశంలో ఒక్కపక్క నిరుద్యోగం పెరుగుతుంటే ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా కారాల నిమిత్తం చేస్తుందో ఊహించుకోవచ్చు పురుష కార్మికులు రోజుకు 252 రూపాయల వరకు సంపాదిస్తున్నారు మహిళా కార్మికులు 159 రూపాయల వరకు మాత్రమే సంపాదిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం పెల్లి పట్టణ ఏఐటియుసి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు



ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి ఐఎఫ్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

## పది గంటలు దాటినా పత్తాలేని సిబ్బంది

## డాక్టర్ల కోసం గర్భిణులు పడిగాపులు



గద్వాల మే 20 (వుదయం ప్రతినిధి) ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణులు రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో సిబ్బంది కంటే ముందు వివిధ పరీక్షల కోసం ఆసుపత్రి వద్ద గంట తరబడి వైద్య సిబ్బంది కోసం ఎదురు చూడాల్సిన అవసరం వచ్చిందని సోమవారం ధరూర్ మండల కేంద్రంలోప్రాథమిక ఆరోగ్య హాస్పటల్లో వైద్య సిబ్బంది అందుబాటు లో లేకపోవడంతో గర్భిణులు రోగులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్కార్ వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు పరచడంలో ఆసుపత్రి సిబ్బంది నీరుకారుస్తూన్నారు. ఉదయం 10:00 గంటలకు రావాల్సిన వైద్య సిబ్బంది 12:00 గంటలు దాటిన కూడా డ్యూటీ లోకి రావడం లేదు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని గర్భిణులకు రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు కక్ష్య సాధింపు చర్యనే

## : బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్



ఖానాపూర్, మే 20(వుదయం విలేకరి) బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు పెట్టడం కక్ష సాధింపు చర్యనేనని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్ అన్నారు. మంగళవారం రోజున నిర్వహించిన పత్రిక సమావేశంలో అయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారన్నారు. ఒకవైపు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతు కష్టం నీరుగారి పోతున్న నష్టపోయిన రైతుల కోసం ప్రభుత్వ పక్షాన కనీసం పంట నష్ట పరిహారంపై దృష్టి పెట్టకుండా అన్నం పెట్టే రైతన్నకు కనీసం భరోసా కల్పించడం మరచిపోతున్న అధికార నాయకులు అప్పుడెప్పుడో అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్దేశ్యపూర్వకంగా గొడవ చేసిన సంఘటనను ఇప్పుడు 17నెలల గడిచిన తరువాత మా నాయకునిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వేడి ఎడల రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ కార్యకర్తలు,పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలను పసిగట్టడంలో కేంద్రం విఫలం

## ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్




వరంగల్ మే20( వుదయం ప్రతినిధి ) : దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్ట పార్టీ (ఐక్య)– ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు యథేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోధన మెలకువలు మెరుగుపరుచుకోవాలి



పెద్దవంగర, మే 20 (వుదయం ప్రతినిధి): ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా బోధన మెలకువలు మెరుగుపరచుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ రాకేష్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో వృత్తాంతర శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ మంగళవారం చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం రాకేష్, ఎంఆర్పీలతో కలిసి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయటం, ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఈవీఎస్ సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. నిత్యం విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడంతోపాటు ఆకట్టుకునే పద్ధతిలో ఈ నెల 24 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి సాయత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని, ఉపాధ్యాయుల హాజరు ఆన్లైన్ ద్వారా తీసుకోనున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధ్యాయులు ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని కోరారు. కాగా మండలంలోని 22 ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మొత్తం 54 మంది శిక్షణకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఆర్పీలు మధుసూదన్ రెడ్డి, హరి సింగ్, నరేష్, సత్యనారాయణ, కవిరాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రమాదేవి, రంగయ్య పాల్గొన్నారు.

# రైతులకు భూ సమస్యలు ఉండకూడదనే భూ భారతి చట్టం తెచ్చాం

## భూ బారతి అవగాహనా సదస్సులో

## మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ సైదాపూర్ మే20(వుదయం ప్రతినిధి): 20సైదాపూర్ మండలంలో భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాంభూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయిగ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవిరేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాంఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చాం..అని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ పొన్నం, ప్రభాకర్ అన్నారుమనకి ఆదార్ కార్డు ఉన్నట్టు గా ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుందిభూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాంభూమిపై అందరికీ అవగాహన కలగాలి అని భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాంభూ భారతి ద్వారా భూ సమస్యలు పారదర్శకంగా అన్ని గ్రామాలు ,మండలాల్లో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసుకున్నాంసైదాపూర్ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని మండలంగా గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి పొన్నం అన్నారు నిన్ననాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించా ము200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నాంనియోజకవర్గానికి ఒకే ఏడాది లో 3500 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం.. గత 10 సంవత్సరాల్లో కేవలం 230 డబుల్ బెడ్ రూం ఇల్లు మాత్రమే ఇచ్చింది గత ప్రభుత్వం అర్హత కలిగిన పేదలల్లో పేదలకు ఇందిరమ ఇల్లు ఇస్తున్నాంఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు.. ప్రతి గ్రామంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాంమొదటిదశ లబ్ధిదారుల ఎంపిక చివరుదర్శకు వచ్చిందిచిగురు మామిడి మానకొండూరు కాలువ పనులు ప్రారంభం చేస్తామునియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారుఘనపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చేస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే లు కవ్వం పల్లి సత్యనారాయణ, మేడి పల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సీపీ గౌస్ ఆలం, గ్రంధాలయం చైర్మన్ సత్తు మల్లేశం, హుస్నాబాద్, సైదాపూర్, కోహెడ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు కంది తిరుపతి రెడ్డి, దొంత సుధాకర్, నిర్మలా జయరాజ్,ఆర్డివో ఏమార్వో నాయకులు రైతులు తదితరులుపాల్గొన్నారు

# పుష్కరాలలో పరిశీలిస్తూ అప్పటికప్పుడే వాకి టాకీ ద్వారా ఆదేశాలిస్తూ.




జయశంకర్ భూపాలపల్లి మే 20(వుదయం ప్రతినిధి) పరిశీలిస్తూ అప్పటికపుడే వాకి టాకీ ద్వారా ఆదేశాలిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి పుష్కరాల లో భాగంగా 6వ రోజు కాళేశ్వరంలో ఏర్పాట్లను పరిశీలించారు. మంగళవారం కాళేశ్వరంలో పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ ను పరిశీలించారు. భక్తుల రద్దీ బస్సుల ఏర్పాటు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాత్కాలిక బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు 40 షటిల్ బస్సులును ఉచితంగా నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా బస్సు సర్వీసులను కొనసాగించాలని ఆదేశించారు. బాలింత మహిళలు కోసం ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రయాణికులకు బస్సుల సమయ వివరాలను ఎప్పటికప్పుడు మైకు ద్వారా అనౌన్సు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆలయంలో భక్తుల రద్దీని పరిశీలించి భక్తులు క్యూ లైన్ లో ఎక్కువ సమయం వేచి చూడకుండా త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు క్యూ లైన్లలో భక్తులను దర్శనానికి అనుమతించాలని తద్వారా రద్దీ నియంత్రణ జరుగుతుందని తెలిపారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ ను పరిశీలించి అక్కడి నుండి హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ వద్దకు చేరుకొని జాయ్ రైడ్స్ కు వచ్చే ప్రయాణికులను జాయ్ రైడ్ గురించి అడిగి తెలుసుకున్నారు. హెలిప్యాడ్ జాయ్ రైడ్స్ కు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడి నుండి సరస్వతి ఘాట్ చేరుకొని ఘాట్ వద్ద కొనసాగుతున్న పారిశుధ్య పనులు, మంచినీరు సరఫరా, బట్టలు మార్చుకొను గదులను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై భక్తులను ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్ర చేయాలని ఆదేశించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది తో మాట్లాడి వారి సేవలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షణ బోటు ద్వారా గోదావరిలో ప్రయాణం చేసి గోదావరి వరద ప్రవాహం భక్తులకోసం ఏర్పాటు చేసిన బారికేడింగ్, సంగమంలో గజ ఈత గాళ్ళు పహారాను పరిశీలించారు. సరస్వతి ఘాట్ నుండి గోదావరిలో త్రివేణి సంగమం, గోదావరి నది అవతలి ప్రాంతాలను ఏర్పాట్లును పరిశీలించారు. గోదావరి నీటిలో విధులు నిర్వహిస్తున్న గజ ఈత గాళ్ల సేవలను అభినందించారు. భక్తుల సౌకర్యార్థం గోదావరి నది పై భాగంలో సైతం బారికేడింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం సరస్వతి ఘాట్ లో భక్తుల సూచనల మేరకు సరస్వతి ఘాట్ దిగువ తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే వర్షాకాలం దృశ్య

**-ముందస్తుగా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనుల పరిశీలన...**
**-మున్సిపల్ కమిషనర్ టీ మోహన్**



మెట్ పల్లి మే 20 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ రాబోయే వర్షాకాలం దృశ్య ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులను మంగళవారం పరిశీలించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృశ్య చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నందున ముందస్తుగా నేషనల్ హైవే మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందని ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలువడే చెత్తను మురికి కాలువలో వేయవద్దని చెత్త వేసినచో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయి దోమలు వ్యాప్తి చెంది అవి మనకు కుట్టడం వలన అనారోగ్యం పాలవుతు ఆస్పత్రిలో చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటుంది కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి మురికి కాల్వలో గాని రోడ్లపై గాని చెత్త వేయరాదని తెలిపారు పట్టణ ప్రజలు సహకరిస్తేనే మెట్పల్లి పట్టణం స్వచ్ఛ పట్టణంగా పరిశుభ్రంగా ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో బక్రీద్ పండుగపై సమీక్ష సమావేశం





నారాయణపేట టౌన్ మే20(వుదయం ప్రతినిధి) బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్. పి. యోగేష్ గౌతమ్ బక్రీద్ పండుగ పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటది వెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. మస్జీద్, ఈద్గాల దగ్గర శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో. డి. ఎస్. పి. లింగయ్య, జిల్లా మైనారిటీ అధికారి రషీద్, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు అబ్దుల్ ఖాదర్, ఎంఐఎం సదర్, యూసుఫ్ తాజ్, కాంగ్రెస్ ప్రతినిధి సర్ఫరాజ్ అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలలో మాతా శిశు కేంద్రం, షీ గది ప్రారంభం




జయశంకర్ భూపాలపల్లి మే 20(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాలలో ఏర్పాటుచేసిన మాతా శిశు కేంద్రం షి గదిని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మయంగ్ సింగ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్గదర్శనం మేరకు తాత్కాలిక బస్టాండ్ లో మాతా శిశు, షీ రూములు ఏర్పాటు చేశామని అన్నారు సరస్వతి పుష్కరాలకు వచ్చే మహిళలు సౌకర్యార్థం మాతా శిశు కేంద్రం, షీ గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ రూమును, బ్రెస్ట్ ఫీడింగ్ కేంద్రాన్ని మహిళలు, పాలిచ్చే తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఇందు, ఆషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలుగు యువత అధ్యక్షుడిగా అనిల్

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



మే 20 (వూదయం ప్రతినిధి) రానున్న 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యువతకు పెద్దపీట వేయాలని ఆలోచనలో భాగంగా కొత్తపేట నియోజక వర్గంలో కీలకమైన ఆత్రేయపురం మండలం నుండి యువకుడు వెచ్చ అనిల్ కు ఆత్రేయపురం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించారు గడిచిన ఎన్నికల్లో మండలంలో కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు అనిల్ సేవలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గుర్తించారు త్వరలో భర్తీ కానున్న నామినేటెడ్ పదవుల్లో కూడా వెచ్చ అనిల్ కు కీలక పదవి దక్కే అవకాశాలు ఉన్నాయి ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ తనను గుర్తించిన ఎమ్మెల్యే సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా క్రమశిక్షణతో పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని ఈ సందర్భంగా అనిల్ అన్నారు తనను గుర్తించిన ఉచ్చిలీ గ్రామ నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు

# వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు మృతి



నారాయణపేట టౌన్ మే20(వుదయం ప్రతినిధి) విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గణేష్ ఉత్సవ సమితి పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు మంగళవారం మృతి చెందారు. ఈనెల 12న బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2: 30 నిమిషాలకు అంతిమ శ్వాస విడిచినట్లు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. గత 27 సంవత్సరాల నుండి నారాయణపేట లో వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అనుకూలంగా ఉన్నట్లు వారు తెలిపారు. కాగా ఆయన అంత్యక్రియలను బుధవారం, 21 తేదీ నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయనకు భార్య కూతురు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నమనేని వికాస్ రావు



కోరుట్ల మే 20 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండేటి సురేష్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఈకార్యక్రమంలో చేన్నమనేని వికాస్ రావుతోపాటు భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరావు బద్రి సత్యం బండ అంజయ్య గాందారి శ్రీనివాస్ కంటే రాజం పిడుగు ఆనంద్ రెడ్డి జిల్లా సత్యం కాసోజీ ప్రతాప్ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి తెడ్డు మహేష్ గడ్డం జీవన్ మల్యాల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట టౌన్ మే20(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండున నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సంబంధించి సమావేశం ఎస్పీ యోగేష్ గౌతం తో కలిసి సమీక్షించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ మున్సిపల్ కమీషనర్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సిపిఓ స్పీచ్ కు సంబంధించిన వాటిని చూడాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు డీఈవో ఆధ్వర్యంలో నిర్వహించాలని మైక్ ఇతర సదుపాయాలు డిపిఆర్ఓ నిర్వహించాలన్నారు. డి ఎం హెచ్ ఓ వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఫైర్ ఇతర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జూన్ 2వ న పరడే గ్రౌండ్ లో అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బార్కెట్లు ఇతర పార్కింగ్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లింగయ్య జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలు భక్తులకు మెరుగైన వైద్య సేవలు



జయశంకర్ భూపాలపల్లి మే 20(వుదయం ప్రతినిధి) కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు సందర్భంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు ఈ నెల 15 వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలలో భాగంగా కాళేశ్వరం ప్రాంతానికి విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి ప్రతి రోజూ 24%శ%7 మూడు షిఫ్టులలో ఈ ఆరోగ్య కేంద్రాలు నిర్వహించ బడుతూ భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. సాధారణ వైద్య పరీక్షలు రక్తపోటు, మధుమేహం, శ్వాస సంబంధిత పరీక్షలు ఫస్ట్ ఎయిడ్ చికిత్సల సౌకర్యాలు కల్పించారు 9 మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయగా అందులో మెయిన్ ఘాట్, విఐపి ఘాట్, టెంట్ సిటీ, తాత్కాలిక బస్ స్టాండ్, పాత బస్ స్టాండ్, హరిత విశ్రాంతి భవనం, సరస్వతి ఘాట్, దేవాలయం వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ముగ్గురు స్పెషలిస్ట వైద్యులతో 24%శ%7 వైద్య సేవలు, అందిస్తున్నారు ఒక రిఫరల్ యూనిట్ 6 మంది ఎంజిఎం స్పెషలిస్ట్ వైద్యులు పర్యవేక్షణలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నారు 5 అంబులెన్సులు ఏర్పాటు చేసి అందులో ఒకటి అడ్వాన్సు డ్ లైఫ్ సపోర్ట్ తో ఉండే వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఐదు ద్విచక్ర వాహనాల అంబులెన్సును ఏర్పాటు చేశారు ఓఆర్ఎస్ కిట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అన్ని వైద్య శిబిరాల్లో అందుబాటులో ఉంచారు ప్రతి శిబిరంలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ మరియు ఒక ఫార్మసిస్ట్ విధులు నిర్వహిస్తున్నారు స్పెషలిస్టు వైద్యులు 23 మంది, వైద్యులు 10 మంది, ఏ ఎన్ ఎమ్స్, సూపర్ వైజర్స్, ఆశా వర్కర్లు 243 మంది, సపోర్టింగ్ స్టాఫ్ 130 మంది వైద్య సిబ్బంది పుష్కరాలలో విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున భక్తుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఏదేని ఆరోగ్య సమస్యలు వస్తే భక్తులు జాప్యం చేయక సమీపంలోని వైద్య కేంద్రాలను సంప్రదించి తక్షణ వైద్య సేవలు పొందాలని సూచించారు. మొబైల్ బైక్ వాహనాలు ద్వారా భక్తులకు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందిస్తున్నామని ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తరచూ త్రాగాలని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి:మద్దాల ప్రభాకరరావు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు




మధిర మే 20 (వుదయం ప్రతినిధి) ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు పీహెచ్సి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ కార్మిక చట్టాల సవరణను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతం చేస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ల వరకు అమలుకు చర్యలు మరింత వేగవంతం చేసింది అవి అమల్లోకి వస్తే భారత కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారతారని ప్రభుత్వాల దయాదాక్షణ పై బ్రతకాల్సిన స్థితి వస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థ నీటిల్లో ప్రైవేటీకరణ విధానాల దూకుడుగా అమలుచేస్తుంది ప్రభుత్వ వైద్యం రంగములో కూడా కార్పొరేట్ సంస్థలకు భాగ్యస్వామ్యం కల్పించి వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సగ్గుర్తి సంజీవ రావు, వర్కర్ల నాయకులు సుధా రాణి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**సిఐటియు ఏఐటీయూసీ**




మే 20 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం దమ్మపేట బస్టాండ్ సెంటర్ నుండి మల్కారం రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో జరిగిన సభలో సూరమ్మ, రాధ, అధ్యక్షతన జరిగిన సభలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఎస్ ధర్మ, ఏఐకేఎస్ జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ కార్మికులకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఒకవైపు పోరాటాలు నిర్వహిస్తుంటే మరొకవైపున కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. అనేక త్యాగాల ఫలితమే కార్మిక చట్టాలని ఆ చట్టాలను సవరించి పెట్టుబడుదారులకు కార్మికులను బలి పెట్టే కార్మిక కోడ్లను తీసుకువస్తుంటే కార్మిక వర్గం చేతులు ముడుచుకొని కూర్చోదని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను పాలకులు మార్చుకునేంతవరకు అలుపెరిగిన పోరాటాలు నిర్వహిస్తారని అంతిమంగా కార్మిక వర్గానిదే విజయమని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను భ్రష్టు పట్టించి పారిశ్రామికవేత్తలకు కట్టపెట్టే ప్రయత్నాలు చేశారని దాని ఫలితంగానే అన్ని వ్యవస్థలు సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆబోతు చెన్నకేశవులు, శ్రీలత, పద్మ, శ్రీదేవి, కుమారి, జయ, మురహరి రఘు, ఏ ఐ టి సి నాయకులు బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## రైల్వే ప్రయాణికులకు ఇకపై ఆ సౌకర్యం లేదు

రైలు ప్రయాణాల్లో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా స్లీపర్ ఏసీ క్లాసుల్లో ప్రయాణించే వారికి రైల్వే శాఖ తీసుకువచ్చిన నూతన నిబంధనలు ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చివేయనున్నాయి. వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కలిగిన వారికి ఇకపై రిజర్వేషన్ బోగీల్లో ప్రవేశం లేదని తేల్చి చెప్పింది. ఈ సంచలన నిర్ణయంతో పాటు, రిజర్వేషన్ గడువు తగ్గింపు, ఆన్‌లైన్ బుకింగ్‌లో ఓటీపీ విధానం వంటి మరిన్ని మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ నూతన నిబంధనలు ఏమిటి? భారతీయ రైల్వే ప్రయాణికులకు ముఖ్యంగా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించే వారికి ఇది గమనించదగ్గ విషయం. మే 1, 2025 నుంచి రైల్వే శాఖ ప్రవేశపెట్టిన నూతన నిబంధనల ప్రకారం, ఇకపై వెయిట్‌లిస్ట్ కలిగిన టిక్కెట్లతో స్లీపర్ లేదా ఏసీ బోగీల్లో ప్రయాణించేందుకు అనుమతి లేదు. ఈ నిర్ణయం రైళ్లలో పెరుగుతున్న రద్దీని నియంత్రించేందుకు మరియు కన్ఫర్మ్ టిక్కెట్లు కలిగిన ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కలిగిన కొందరు ప్రయాణికులు రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించేందుకు ప్రయత్నించేవారు. అయితే, కొత్త నిబంధనల ప్రకారం ఆ అవకాశం ఇకపై ఉండదు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ ద్వారా పొందిన



వెయిట్‌లిస్ట్ టిక్కెట్లు కేవలం జనరల్ (రిజర్వేషన్ లేని) బోగీల్లో ప్రయాణించడానికి మాత్రమే అనుమతించబడతాయి. ఒకవేళ ఎవరైనా ప్రయాణికుడు వెయిట్‌లిస్ట్ టిక్కెట్‌తో స్లీపర్ లేదా ఏసీ బోగీలో ప్రయాణిస్తూ పట్టుబడితే, వారికి భారీ జరిమానా విధించబడుతుంది. స్లీపర్ క్లాస్‌లో అయితే రూ. 250 వరకు, ఏసీ క్లాస్‌లో అయితే రూ. 440 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, వారు ఎక్కిన స్టేషన్ నుంచి తర్వాతి స్టేషన్ వరకు ఛార్జీ కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని టిక్కెట్ తనిఖీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. వెయిట్‌లిస్ట్ టిక్కెట్లతో రిజర్వేషన్ బోగీల్లోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తే వారిని రైలు దింపేసే అధికారం కూడా వారికి ఉంటుంది. రైల్వే శాఖ కేవలం ప్రయాణ నియమాల్లోనే కాకుండా, టిక్కెట్ల రిజర్వేషన్ ప్రక్రియలో కూడా మార్పులు చేసింది. ఇకపై ప్రయాణానికి 120 రోజుల ముందు కాకుండా, కేవలం 60 రోజుల ముందు మాత్రమే రిజర్వేషన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. టిక్కెట్ల బ్లాకింగ్‌ను నివారించేందుకు మరియు నిజమైన ప్రయాణికులకు టిక్కెట్లు అందుబాటులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ టిక్కెట్ల బుకింగ్‌లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు రైల్వే శాఖ ఓటీపీ (వన్-టైమ్ పాస్‌వర్డ్) విధానాన్ని తప్పనిసరి చేసింది. ఇకపై ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే ప్రతి ఒక్కరూ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాల్సి ఉంటుంది. ఇది వినియోగదారుల ఖాతాలను అనధికారికంగా ఉపయోగించకుండా నిరోధిస్తుంది.

## భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చలు

భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక రంగంలో తమ వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి. అందుకు సంబంధించిన చర్చల గురించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. మొదటి దశ వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడంపై భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ లుట్నిక్ వాషింగ్టన్‌లో నేడు (మంగళవారం)



సమావేశమయ్యారు. ఈ విషయాన్ని పీయూష్ గోయల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ చిత్రాన్ని పోస్ట్ చేసి తెలిపారు. ఫస్ట్ ఫేస్ చర్చలు పూర్తి చేసే దిశగా మంచి చర్చలు జరిగాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడానికి చర్చలు జరిపారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం, అమెరికా తమ ఆర్థిక సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ఈ ఒప్పందం మొదటి దశను ఈ సంవత్సరం సెప్టెంబర్-అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ చర్చలలో మార్కెట్ యాక్సెస్, రూల్స్ ఆఫ్ ఒరిజినల్, నాన్-టారిఫ్ బారియర్స్ వంటి అనేక అంశాలు ఉన్నాయి. అమెరికా.. భారతదేశంలో తమ వస్తువులు ఎదుర్కొంటున్న కొన్ని సుంకేతర అడ్డంకులపై ఆందోళన వ్యక్తం చేసింది. అదే సమయంలో, భారతదేశం తమ శ్రమాధార రంగాలైన టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ గూడ్స్, గార్మెంట్స్, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటి ఉత్పత్తులకు సుంకాల సడలింపులను కోరుతోంది. మరోవైపు, అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, డైరీ, వ్యవసాయ ఉత్పత్తులైన ఆపిల్స్, ట్రీ నట్స్ వంటి రంగాలలో సుంకాల సడలింపులను కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు తమ వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి, పరస్పర లాభాలను సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## భారీగా తగ్గిన బంగారం ధరలు..



ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది. హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

## సుప్రీం లో టెల్కోలకు చుక్కెదురు



దేశంలోని టెలికాం కంపెనీల (టెల్కో)కు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. తమ సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్)పై చెల్లించాల్సిన బకాయిల నుంచి మినహాయింపు ఇప్పించాలన్న వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్, టాటా టెలిసర్వీసెస్ విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయ స్థానం తోసిపుచ్చింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏజీఆర్ బకాయిలపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును టెల్కోలు పొరపాటుగా అర్థం చేసుకున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఈ పిటిషన్లు చూస్తుంటే ఆందోళన, ఆశ్చర్యం కలుగుతోంది. ఒక బహుళజాతి కంపెనీ (ఎంఎన్‌సీ) ఇలాంటి పిటిషన్ దాఖలు చేస్తుందని ఊహించలేం. ఈ పిటిషన్‌ను మేము డిస్మిస్ చేస్తున్నాం' అని వొడాఫోన్ ఐడియాకు సుతిమెత్తగా చీవాట్లు పెట్టింది. అయితే ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న టెల్కోలను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే తాము అడ్డురామని వొడాఫోన్ కంపెనీ తరపున వాదించిన సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గికి ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ఆదుకోవాలని ఉన్నా ఏజీఆర్ బకాయిలపై 2021 జూలైలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు అందుకు అడ్డంకిగా ఉందని రోహత్గి ధర్మాసనానికి చెప్పారు. దాంతో ధర్మాసనం ఈ విషయంపై స్పష్టతనిచ్చింది.

ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వం వొడాఫోన్ ఐడియాను ఆదుకునేందుకు కొత్త చర్యలు ఏమైనా తీసుకునే అవకాశం ఉందనే ఆశలు చిగురిస్తున్నాయి.

## విదేశీ కంపెనీలపై పారాహుషార్

దొడ్డి దారిన భారత కంపెనీలను చేజిక్కించుకునే విదేశీ కంపెనీలకు చెక్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలనూ సమీక్షిస్తున్నట్లు సమాచారం. దాదాపు తుది దశకు చేరిన కొత్త నిబంధనలను ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని భావిస్తున్నారు. చైనాతో సహా భారత్‌తో భూ, సముద్ర సరిహద్దులు ఉన్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డీఐపై ఇప్పటికే అనేక ఆంక్షలు ఉన్నాయి. ఈ కంపెనీలు భారత్‌లో సొంత కంపెనీలు పెట్టాలన్నా లేదా స్థానిక సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీలు ఏర్పాటు చేయాలన్నా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయినా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు దొడ్డి దారిన దేశీయ కంపెనీల ముసుగులో భారత్‌లో తమ సొంత వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఎఫ్‌డీఐ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. కొత్త నిబంధనలతో దేశంలోని విదేశీ కంపెనీలు తమ వాటాలు బదిలీ చేయాలన్నా ప్రభుత్వ ముందస్తు అనుమతిని తప్పనిసరి చేయబోతున్నారు.




## రూ. 6,200 కోట్ల కుంభకోణం !

మనీలాండరింగ్ ఆరోపణలతో యుసిఒ బ్యాంక్ మాజీ సిఎండి సుబోధ్ కుమార్ గోయెల్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తెలిపింది. కొల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి రూ. 6,200 కోట్లకు పైగా బ్యాంకు రుణాలను మళ్లించినట్లు పేర్కొంది.

ఈ నెల 16న న్యూఢిల్లీలోని తన నివాసంలో గోయెల్‌ను ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. 17న కోల్‌కతాలోని ప్రత్యేక మనీలాండరింగ్




నిరోధక చట్టం కోర్టులో హాజరుపరచినట్లు, 21న వరకు కస్టడీకి అప్పగించినట్లు ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. గోయెల్ సిఎండిగా ఉన్న కాలంలో, కొల్‌కతాకు చెందిన సిఎస్‌పిఎల్ కంపెనీకి రూ.6,210.72 కోట్ల నిధులు మళ్లించినట్లు ఇడి తెలిపింది

. దీనికి బదులుగా నగదు, స్థిరాస్తులు, ఖరీదైన వస్తువుల రూపంలో గోయెల్ పొందుకున్నట్లు విచారణలో తేలిందని వెల్లడించింది. సిఎస్‌పిఎల్ ప్రధాన ప్రమోటర్ అయిన సంజరు సురేఖను గతేడాది డిసెంబర్‌లో ఇడి అరెస్టు చేసింది.

# జాతీయం – అంతర్జాతీయం



## కాల్పుల విరమణపై అమెరికాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు

న్యూఢిల్లీ : పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ గురించి అమెరికాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని శశిథరూర్ నేతృత్వంలో విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ ప్యానెల్‌కు కేంద్రం తెలిపింది. ఈ కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం లేదని కూడా స్పష్టం చేసింది. వివిధ పార్టీలకు చెందిన 23 మంది సభ్యులు ఉన్న ప్యానెల్‌తో కేంద్ర ప్రభుత్వం తరపున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, ఇతర అధికారులు సోమవారం మూడు గంటలపాటు సమావేశమయ్యారు. ప్యానెల్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మిస్రి, అధికారులు సమాధానం ఇచ్చారు. భారత్ పాకిస్తాన్ కాల్పుల విరమణ ప్రకటించకముందే అమెరికా అధ్యక్షులు ట్రంప్ మొదటగా ఈ విషయాన్ని ప్రకటించారో వివరణ ఇవ్వాలని సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ కోరారు. దీనికి ప్రభుత్వంపై విధంగా సమాధానం ఇచ్చింది. అమెరికా అధికారులతో చర్చలు ఒక సాధారణ ప్రక్రియలో భాగమని చెప్పారు. రష్యా ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించాలని భారత్ జోక్యం చేసుకోవడంతో సమానంగా దీన్ని చూడాలని, ఇతర దేశాలు కూడా భారత్ పాక్‌పై ఇదే విధంగా స్పందించడం సహజమని అధికారులు వివరించారు. మూడో పక్షం మధ్యవర్తిత్వం ఉండకూడదనే విధానం నుంచి భారత్ తప్పుకోలేదని వివరించారు. దాడుల గురించి ముందుగానే పాకిస్తాన్‌కు సమాచారం ఇచ్చారనే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కూడా మిస్రి, అతని బృందం ఖండించింది. మొదటి దాడి తరువాతే ఆపరేషన్ సిందూర్ గురించి భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ పాకిస్తాన్‌తో మాట్లాడారని తెలిపారు. ఇటీవల కాలంలో పాకిస్తాన్ ప్రోత్సహించే ఉగ్రవాద కార్యకలాపాలు భారత్‌లో పెరిగాయని మిస్రి ప్యానెల్‌కు వివరించారు. గత ఏడాదిలో 24 ఉగ్రదాడులు జరిగాయిని, ఇందులో 24 మంది భద్రతా సిబ్బంది, 30 మందికి పైగా సాధారణ ప్రజలు మరణించారని మిస్రి చెప్పారు. సమావేశం తరువాత థరూర్ విలేకరులతో మాట్లాడుతూ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మిస్రి, అధికారులు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొన్న మిస్రికి ప్యానెల్ సంఘీభావం తెలిపినట్లు చెప్పారు. మిస్రికి సంఘీభావంగా ఒక తీర్మానం ప్రవేశపెట్టాలనుకున్నా, వద్దని మిస్రి అభ్యర్థించారని థరూర్ విలేకరులకు తెలిపారు.

## గాజా మొత్తాన్ని స్వాధీనం చేసుకుంటాం



గాజా మొత్తాన్ని తమ అధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఉద్రిక్తతల వేళ గాజాలో మరోసారి దాడుల తీవ్రతను పెంచిన నేపథ్యంలో ప్రధాని నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. దౌత్య కారణాలకు లోబడి గాజాలో క్షామాన్ని నివారించాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. “ మా పోరాటం తీవ్ర స్థాయిలో ఉంది. వేం పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణ లోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గేదేలేదు. విజయం సాధించాలంటే మనల్ని అడ్డుకోలేరనే విధంగా వ్యవహరించాలి” అని టెలిగ్రామ్ వేదికగా నెతన్యాహు ఒక వీడియోను పోస్టు చేశారు. మరోసారి ఇజ్రాయెల్ గాజాపై దాడుల తీవ్రతను పెంచింది. శనివారం అర్ధరాత్రి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పలు నివాసాలు, శిబిరాలపై వైమానికి దాడులు జరిపింది. ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియా లోని శరణార్థి శిబిరంలో 26 మంది, మొత్తం 103 మంది మరణించారని స్థానిక ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణం గానే దాడులను తీవ్రం చేసినట్లు ఇటీవల నెతన్యాహు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా లోని రెండో అతిపెద్ద నగరమైన ఖాన్ యూనిస్ , సమీప ప్రాంతాలను ఖాళీ చేయాలని, స్థానిక ప్రజలకు ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. ప్రమాదకరమైన పోరాట ప్రాంతాలుగా పరిగణిస్తున్నట్టు పేర్కొంది. మరోవైపు దోహాలో జరుగుతున్న చర్చల్లో హమాస్ బహిష్కరణ అంశాన్ని ఇజ్రాయెల్ తెరపైకి తీసుకొచ్చిందని తెలుస్తోంది. యుద్ధం శాశ్వతంగా ఆగాలంటే గాజా పాలన నుంచి హమాస్ వైదొలగాలని, ఆయుధాలు అప్పగించాలని, ఆ సంస్థ ఉగ్రవాదులంతా ఇతర దేశాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తోంది. అయితే గాజా నుంచి వెళ్లిపోవడానికి ఆయుధాలు అప్పగింతకు తాము సిద్ధంగా లేమని హమాస్ చెప్పినట్టు తెలుస్తోంది.



## అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నట్టు ఆయన కార్యాలయం తెలియజేసింది. ఇటీవల బైడెన్‌కు ఆ వ్యాధి లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షించి ఆయన ప్రోస్టేట్‌లో చిన్న కణతి ఏర్పడినట్టు గుర్తించారు పరీక్షల్లో క్యాన్సర్ నిర్ధారణ అయినట్టు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ క్యాన్సర్ తీవ్రత ఎక్కువగా ఉందని అందులో వెల్లడించింది. దీనికి సంబంధించి చికిత్స అందించే అంశంపై బైడెన్ కుటుంబ సభ్యులు వైద్యులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలిపింది. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌సోషల్ వేదికగా స్పందించారు. “ జోబైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ విషయం తెలిసి నేను, మెలానియా చాలా బాధపడ్డాం. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం ” అని ట్రంప్ పేర్కొన్నారు. బైడెన్‌కు క్యాన్సర్ విషయం తనను కలచివేసిందని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బైడెన్ కుటుంబానికి తాము అండ గా ఉంటామని ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. బైడెన్ పోరాట యోధుడని, ఈ క్యాన్సర్‌ను ఆయన ధైర్యంగా ఎదుర్కొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు బైడెన్ ఆరోగ్యం గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## భవిష్యత్తులో మహమ్మారిని నివారించే తీర్మానానికి ఆమోదం

భవిష్యత్తులో వచ్చే మహమ్మారిని నివారించేందుకు ప్రపంచవ్యాప్త ఒప్పందాన్ని ఆమోదించాలని పిలుపునిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా సభ్యులంతా ఓటు వేశారు. ఈ తీర్మానంపై నేడు (మే 20) జరిగే పూర్తి ప్లీనరీలో చర్చ జరగనుంది. అనంతరం వివిధ దేశాల అధ్యక్షులతో కూడిన ఉన్నతస్థాయి విభాగం సమావేశంలో వెల్లడించనున్నట్లు డబ్ల్యుహెచ్ఓ ఒక ప్రకటనలో పేర్కొంది. కొవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన మూడేళ్ల ప్రాతిపదికను అనుసరించి ఈ తీర్మానంపై ఓటింగ్ జరిగింది. కొవిడ్ సమయంలో మహమ్మారిని నివారించడం, సిద్ధం చేయడం మరియు వాటికి ప్రతిస్పందించడంలో ఉన్న అంతరాలు మరియు అసమానతలను పరిష్కరించడానికి ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఒప్పందంపై చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందాన్ని డబ్ల్యుహెచ్ఓ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కింద ఆమోదించింది. ప్రపంచ దేశాలు, డబ్ల్యుహెచ్ఓ వంటి అంతర్జాతీయ సంస్థలు, పౌరసమాజం, ప్రైవేట్ రంగం మరియు



ఇతర భాగస్వామ్యాల మధ్య బలమైన సహకారం మరియు సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా మహమ్మారిని నివారించడం, భవిష్యత్తులో మహమ్మారి సంక్షోభ సంభవించినపుడు మెరుగ్గా స్పందించడం లక్ష్యంగా పెట్టుకుందని డబ్ల్యుహెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపింది. కొవిడ్ తర్వాత భవిష్యత్తులో వచ్చే మహమ్మారి నుండి ప్రపంచాన్ని రక్షించేందుకు కలిసిరావాలని నిర్ణయించుకున్న సభ్యదేశాలను డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ అభినందించారు.

## సంభాల్ మసీదు సర్వే సబబే



ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ మసీదు వ్యాజ్యం విషయంలో అలహాబాద్ హైకోర్టు సోమవారం స్పందించింది. అక్కడి షాహీ జమా మసీదు, హరిహర్ దేవాలయ వివాదంలో భూమి సర్వే జరపాలనే స్థానిక కోర్టు రూలింగ్‌ను హైకోర్టు సమర్థించింది. సర్వే ఆదేశాలను నిలిపివేయాలని మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. వ్యాజ్యం విచారణ కొనసాగుతుంది. కోర్టు కమిషనర్ నియామకం కూడా చెల్లనేరుతుందని జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. మసీదు కమిటీ , దేవాలయ తరఫు వాది హరిశంకర్ జైన్, ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) సంబంధిత న్యాయవాదుల వాదనలు విన్న తరువాత రిజర్వ్ చేసి ఉంచిన తీర్పును హైకోర్టు ఇప్పుడు వెలువరించింది. ఇక్కడ వ్యవహారం అంతా సజావుగానే ఉంది. ఇక్కడ ఇప్పుడు సాగే ప్రార్థనా స్థలిని మార్చడం లేదు. అదే విధంగా ఏ కోణంలో కూడా ఇక్కడి పూజాదికాల వ్యవహారాలలో మార్పు చేయడం లేదు. వాది ఈ విషయంలో ఇక్కడి కట్టడం సురక్షిత కట్టడం చట్టం పరిధిలోకి వచ్చినందున తమకు సరైన హక్కు కల్పించాలని వేడుకున్నారని ధర్మాసనం తెలిపింది. ఇంతకు మించి వేరే విషయం ఏదీ లేనందున కొత్తగా సర్వే ఆదేశాల రద్దు వంటి వాటిపై దాఖలు అయిన పిటిషన్లు చెల్లనేరవని తెలిపారు. 1958 చట్టంలోని సెక్షన్ 18 పరిధిలో 1920లో దీనిని సురక్షిత కట్టడాల పరిధిలోకి తీసుకువచ్చారని వివరించారు. కోర్టు నియుక్త కమిషనర్ ద్వారా ఈ ప్రాంతంలో సర్వేకు సంభాల్ కోర్టు వెలువరించిన ఆదేశాలను మజీదు కమిటీ హైకోర్టు సవాలు చేసింది. దిగువ కోర్టులో తమకు సరైన న్యాయం దక్కకపోవడంతో ఎగువ కోర్టుకు వెళ్లాల్సివచ్చిందని తెలిపారు. మసీదు కమిటీ వాదనలను అంగీకరించేందుకు కోర్టు తిరస్కరించింది. 1877లోనే సమస్య పరిష్కారం అయింది. తరువాత హైకోర్టు సంబంధిత డిక్రీని నిర్ధారించిన విషయాన్ని హైకోర్టు వెల్లడించింది.

## బెంగళూరు భారీ వర్షాల వల్ల ఐదుగురు మృతి

బెంగళూరు : బెంగళూరులో నిన్న కురిసిన భారీ వర్షానికి వరదనీరు రోడ్డుపై నిలిచిపోయి నదుల్ని తలిపిస్తుంది. ఈ వర్షాల వల్ల నివాసితులు, వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం కూడా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే బెంగళూరు నగరానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించింది. కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం బెంగళూరు నగరంలో 8 సెం.మీ నుంచి 10 సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని బెంగళూరు వాతావరణశాఖ డైరెక్టర్ ఎన్. పువియరసు తెలిపారు. కాగా, నిన్న కురిసిన భారీ వర్షం వల్ల ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు కరెంట్ షాక్ వల్ల చనిపోయారు. ఇక 63 ఏళ్ల మన్మోహన్ కామత్, 12 ఏళ్ల దినేష్‌లు వరద నీటిలో చిక్కుకుపోయారు. అయితే వీరిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించేలోపే ఇద్దరూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వర్షాల దెబ్బకు బెంగళూరులోని మహదేవపురలో గోడ కూలి శశికళ (35) అనే మహిళ మృతి చెందింది. ఈమె ఐజెడ్ఎంఓ లిమిటెడ్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో హౌస్‌కీపింగ్ స్టాఫ్‌గా పనిచేశారు. గోడకూలిన ఘటన మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో జరిగింది.

## ఖాన్ యూనిస్‌ను ఖాళీ చేయండి

గాజా: ఇజ్రాయిల్ దారుణాలకు హద్దు లేకుండా పోతోంది. గాజాలో రెండవ అతిపెద్ద నగరమైన ఖాన్ యూనిస్‌ను, ఆ చుట్టపక్కల పట్టణాలను ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సైనిక ప్రతినిధి అవిచాయ్ అదారీ సోమవారం సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. ఇజ్రాయిల్ సైనిక కార్యకలాపాలను విస్తరిస్తోందని, అందులో భాగంగా ఇక ఈ ప్రాంతమంతా ప్రమాదకరమైన యుద్ధ జోన్‌గా పరిగణించబడుతుందని ఆ పోస్టులో పేర్కొన్నారు. కొత్త ఆపరేషన్లతో ఇజ్రాయిల్ తన యుద్ధాన్ని మరింత ఉధృతం చేస్తున్న నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడ్డాయి. ఇప్పటికే వేలాదిమంది రిజర్వ్ సైనికులను పిలిపించిన ఇజ్రాయిల్ మిలటరీ గాజా ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో పదాతి దళ దాడులను మరింతగా విస్తరించాలని భావిస్తోంది. మరోవైపు గాజాలోకి ప్రాథమికంగా మానవతా సాయాన్ని పంపేందుకు ఇజ్రాయిల్ అంగీకరించింది. గాజాలో నెలకొన్న ఆహార సంక్షోభం కారణంగా తమకొత్త మిలటరీ ఆపరేషన్ స్తంభించిపోతోందని అందుకే తాము ప్రాథమిక స్థాయిలోనే ఆహార సాయాన్ని గాజాలోకి అనుమతించాలని భావిస్తున్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు చెప్పారు. ఈమేరకు తమ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. దాదాపు మూడు మాసాలుగా గాజాలోకి ఎలాంటి సాయాన్ని వెళ్లనివ్వకుండా ఇజ్రాయిల్ ఆంక్షలు విధించింది. దీంతో పెద్ద సంఖ్యలో మందులు, ఆహారం, ఇతర నిత్యావసరాలను తీసుకువచ్చిన ట్రక్కులు గాజా వెలుపలే నిలిచిపోయాయి. ఎప్పుడు ఆహార సాయం గాజాలోకి ప్రవేశిస్తుందో స్పష్టమైన సమాచారం లేదు. గాజాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ఇప్పటికే అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## భారత్ ధర్మసత్రం కాదు

న్యూఢిల్లీ: ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. మనదేశంలో ఆశ్రయం కోరుతూ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ధర్మాసనం ప్రశ్నించింది. అసలేం జరిగిందంటే.. నిషేధిత సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీ ఈ)తో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో 2015లో శ్రీలంకకు చెందిన ఓ వ్యక్తిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2018లో అతడిని దోషిగా తేలుస్తూ 10 ఏళ్ల శిక్షఖరారు చేసింది. అనంతరం ఆ వ్యక్తి మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, శిక్షను ఏడేళ్లకు తగ్గిస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అయితే శిక్ష పూర్తి కాగానే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశం లోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసిం ది. “ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారత దేశం ఆశ్రయం ఇవ్వాలా ? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదు. ” అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.



## భారత్‌కు అమెరికా షాక్

### ఎగుమతైన 15 కంటెయినర్ల మామిడిపండ్లు తిరస్కరణ

న్యూఢిల్లీ : భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. ప్రధాని మోడీ స్నేహితుడైన ఆయన.. అమెరికాకు రెండో సారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు షాక్‌లు ఇస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. తాజాగా, అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడిపండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల (రూ.4.27 కోట్లు) నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ ప్రక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ ప్రక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. ”పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదు” అని అమెరికా వ్యవసాయ విభాగం (యుఎస్‌డిఎ) స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా?



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాదించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.



## ఉలవలు తింటే మీ ఆరోగ్యం రేసు గుర్రమే

ఎక్కిళ్ళ సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందవచ్చు. జ్వరం, ఆయాసం, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఉలవల కషాయం తాగితే ఆ సమస్యల నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. మూత్ర సంబంధ సమస్యలు నివారించడంలో ఉలవలు సహాయపడతాయి. దీనికోసం ఒక కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరినీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట తగ్గుతుంది. కిడ్నీ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో ఉలవలు దోహదపడతాయి. వీటిలోని పోషకాలు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా రక్షిస్తాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన చెడు కొమ్మును కరిగించడంలో ఉలవలు సహాయపడతాయి. తద్వారా గుండెకు రక్త సరఫరా మెరుగుపడుతుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. పిల్లల ఎదుగుదలకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి పిల్లల శారీరక,మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయి. వారికి బలాన్ని ఇస్తాయి. అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. ఉలవలు శరీరంలో పేరుకుపోయిన కఫాన్ని తగ్గిస్తాయి. చర్మ సమస్యలు నివారణలో కీళ్ళనొప్పుల నివారణలో బాగా పనిచేస్తాయి.

## ఈ జ్యూస్‌తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!



వేసవి కాలంలో చాలా మంది బరువు తగ్గాలని అనుకుంటారు. ఈ సమయంలో మనం తినే ఆహారం, తాగే నీరు మన శరీరంలోని కొలెస్ట్రాల్ ను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడతాయి. కొన్ని సహజమైన జ్యూస్ లు మన ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని రోజూ తాగితే మన శరీరానికి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూడా అందుతుంది. కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది. చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

## ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!



మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి.

కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

## పాలబువ్వ మీకూ ఇష్టమా..?



మిల్క్‌రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి. సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది. పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

## చర్మంపై ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?

డయాబెటిస్ నేరుగా చర్మానికి సంబంధించినది. డయాబెటిస్ విషయంలో, ప్రారంభ లక్షణాలు చర్మంపై కనిపిస్తాయి. ఈ లక్షణాలలో చర్మంపై దురద, ఎర్రటి దద్దుర్లు ఉంటాయి. ఇది కాకుండా, చర్మంపై అనేక ఇతర తీవ్రమైన లక్షణాలు బయటపడతాయి. చర్మంపై ఏదైనా మార్పు కనిపిస్తే, చక్కెర స్థాయిని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. లక్షలాది మంది డయాబెటిస్ (మధుమేహం) వ్యాధి బారిన పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి గురించి అవగాహనతో ఉండటం చాలా ముఖ్యం.. మధుమేహం అనేది రక్తంలో చక్కెర పరిమాణం చాలా ఎక్కువగా పెరగడం వల్ల సంభవించే దీర్ఘకాలిక వ్యాధి.. ఇది శరీరం అంతటా మీ రక్త నాళాలకు హాని కలిగించవచ్చు. అయితే.. మధుమేహం సాధారణ లక్షణాలు దాహం ఎక్కువగా వేయడం, తరచూ మూత్రవిసర్జన, అలసట, ఆకలి పెరగడం.. డయాబెటిస్ మీ శరీరాన్ని మాత్రమే కాకుండా దాని లక్షణాలు మీ చర్మంపై కూడా కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా డయాబెటిస్ ప్రారంభ లక్షణాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. జననేంద్రియాల చర్మంపై మొటిమలు దాని ప్రారంభ లక్షణంగా పరిగణిస్తారు. దీనితో పాటు, చర్మంపై ఏదైనా కోత లేదా గాయం మానడానికి ఎక్కువ సమయం తీసుకుంటే అది కూడా మధుమేహం వల్లే జరుగుతుంది. ఇది కాకుండా, మధుమేహానికి సంబంధించిన అనేక లక్షణాలు చర్మంపై కూడా బయటపడతాయి. ఈ లక్షణాలను గుర్తించిన తర్వాత, మీరు వెంటనే మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసి చికిత్స ప్రారంభించాలి. ఈ రోజుల్లో డయాబెటిస్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతున్న వ్యాధి.. మారిన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా, ఈ వ్యాధి ఇప్పుడు యువతను కూడా ప్రభావితం చేస్తోంది. డయాబెటిస్ ఉన్నప్పుడు, దాని ప్రభావం చర్మంపై కూడా కనిపిస్తుంది. ఇందులో చర్మం పొడిబారడం, నల్లటి మచ్చలు, ఎర్రటి దద్దుర్లు, చర్మం నల్లగా మారడం కూడా ఉంటాయి. చర్మంపై అలాంటి మార్పు కనిపిస్తే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి డయాబెటిస్ కోసం తనిఖీ చేసుకోవాలి.

# సినిమా



## హైట్ విషయంలో చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. హీరోలతో సమానంగా క్యారెక్టర్ ఉండే కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తమ నటనతో ఎన్నో అవార్డ్స్ కూడా సొంతం చేసుకున్నారు. కొంతమంది హీరోయిన్స్ కెరీర్ బిగినింగ్ లోనే చాలెంజింగ్ పాత్రలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ చాలా మంది కంటెంట్ ఉన్న సినిమాలు ఎంచుకుంటూ దూసుకుపోతున్నారు. రీసెంట్ గా ఓ బ్యూటీ చేసిన రెండు సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. రీసెంట్ గా ఈ యంగ్ బ్యూటీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంది విజయాన్ని అందుకుంది. అయితే చాలా మంది హీరోయిన్స్ లానే తాను కూడా ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదుర్కొన్నా అని తెలిపింది. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? చేసిన రెండు సినిమాలతో భారీ హిట్ అందుకుంది ఈ అమ్మడు. తమిళ్ లో తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులోనూ డెబ్యూ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టింది. ఆమె ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది. వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్. ఆయన డ్యాన్స్‌కి పెద్ద ఫ్యాన్ అని తెలిపింది ఇవానా.ఖ



## 'సూర్య- వెంకీ అట్లూరి' కొత్త సినిమా ప్రారంభం

కోలీవుడ్ హీరో సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా పెట్టాలెక్కింది. సూర్యకు రెట్రో, వెంకీ అట్లూరికి లక్కీ భాస్కర్ చిత్రాలు మంచి విజయాన్ని ఇచ్చాయి. ఇప్పుడు వారిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను తాజాగా ప్రారంభించారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. జీవీ ప్రకాశ్ సంగీతం అందించనున్నారు. హిట్ ఫిల్మ్ 'సార్' (2023) (తమిళంలో 'వాతి'), దుల్కర్ సల్మాన్‌తో 'లక్కీ భాస్కర్' సినిమాల కోసం ఇతర భాషలకు చెందిన హీరోలను ఎంపిక చేసుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి.. ఇప్పుడు మళ్లీ తమిళ హీరో సూర్యతో మరో సినిమా ప్లాన్ చేయడం విశేషం. త్వరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఈ సినిమా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## ఆ టాలీవుడ్ హీరోయిన్‌తో విశాల్ పెళ్లి!

### ముహూర్తం కూడా ఫిక్స్!

కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ పెళ్లిపై మళ్లీ రూమర్లు గుప్పుమంటున్నాయి. త్వరలోనే ప్రముఖ హీరోయిన్ తో కలిసి అతను వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు కోలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని, పెద్దలు కూడా అంగీకారం తెలిపారని ప్రచారం జరుగుతోంది. త్వరలోనే వీరు తమ పెళ్లిపై అధికారిక ప్రకటన వినిపిస్తారని పలు స్థానిక, ఆంగ్ల పత్రికల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాగా ఆ మధ్యన నడిగర్ సంఘం భవనం నిర్మించాకే తన పెళ్లి ఉంటుందని గతంలో విశాల్ ప్రకటించాడు. అందుకు తగ్గట్టుగానే ఇటీవలే నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తయింది. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో విశాల్ తన పెళ్లి గురించి మాట్లాడాడు. త్వరలోనే పెళ్లి చేసుకుంటానన్నాడు. నాది ప్రేమ వివాహమేనని.. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తానని అభిమానులతో చెప్పాడు. ఈ క్రమంలో విశాల్ పెళ్లి వార్తలు మరోసారి గుప్పుమంటున్నాయి. అన్నట్లు ప్రచారంలో ఉన్నట్లు విశాల్ తో ప్రేమలో ఉన్న హీరోయిన్ మరోవరో కాదు కబాలి నటి సాయి ధన్సిక. వీరిద్దరూ వివాహం చేసుకోబోతున్నాడన్న వార్త నిజమేనని విశాల్ సన్నిహితులు కూడా చెబుతున్నారు. ఈ రూమర్లకు బలం చేకూరేలా సోమవారం (మే19) సాయంత్రం సాయి ధన్షిక నటించిన యోగి దా సినిమా కార్యక్రమానికి విశాల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నాడు. ఈ ఈవెంట్‌లోనే తనతో సాయి ధన్సిక వివాహ ప్రకటన ఉండొచ్చనే వార్తలొస్తున్నాయి. అంటే మరికొన్ని గంటల్లో దీనిపై ఓ క్లారిటీ రానుందన్నమాట. కాగా సాయి ధన్సిక కబాలి సినిమాతో వెండితెరకు పరిచయమైంది. అందులో రజనీకాంత్ కూతురిగా అద్భుతంగా నటించింది. ఆ తర్వాత తెలుగులో తెరకెక్కిన షికారు, అంతిమ తీర్పు, దక్షిణ వంటి చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిందీ అందాల తార. ప్రస్తుతం కోలీవుడ్ లో లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో ఎక్కువగా నటిస్తోంది సాయి ధన్సిక.





## అనారోగ్యం బారిన పడ్డ టాలీవుడ్ హీరోయిన్

అప్పట్లో తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా చేసిన పూనమ్ కౌర్.. ప్రస్తుతం రాజకీయాలు అంటూ తిరుగుతోంది. ఇది కాకుండా ఎప్పుడో ఏదో ట్వీట్ వేస్తూ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తాను అనారోగ్య సమస్యతో బాధపడుతున్నానని, అందువల్లే ఇలా మారిపోయానని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ప్రైవేట్ ఈవెంట్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పూనమ్ కౌర్.. ఆయనకు ఓ బహుమతిని అందించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసి.. తన హెల్త్ ప్రాబ్లమ్ గురించి కూడా బయటపెట్టింది. 'గత రెండు రోజులుగా ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నాను. దీని వల్ల ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధి కూడా వచ్చింది. అందుకే శరీరం ఇలా ఉబ్బిపోయింది. యాంటీ బయోటిక్స్ కూడా వాడుతున్నా కదా. అందుకే ఇలా' ?అని పూనమ్ కౌర్ ట్విటర్ లో రాసుకొచ్చింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ పవన్ కల్యాణ్, త్రివిక్రమ్ పై సెటైర్స్ వేస్తూ ట్వీట్స్ పెడుతూ ఉంటుంది. ఆ మధ్య మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోనూ త్రివిక్రమ్ పై ఫిర్యాదు చేసింది. కానీ ఇదెక్కడ వరకు వచ్చిందో తెలీదు. ప్రస్తుతానికైతే పూనమ్.. నటిగా ఎలాంటి సినిమాలు చేయట్లేదు. కాకపోతే ?అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

# క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి. మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండి మీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్ల కి 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ ,ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీది గ్రామ,మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి. నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ, అప్పర్ మానరు పనులు పూర్తి చేస్తున్నాం. శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాం ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి పోయారు కొంత ఇబ్బంది ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకునేలా చేయడం జరిగింది ప్రతి పథకం పేదవాడికి



అందేలాగా చేస్తున్నాం.

నిన్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం సోలార్ ద్వారా మోటార్ సిస్టమ్ అమలు చేస్తున్నాం నిన్న 12600 కోట్లతో అచ్చంపేట లో ఈ పథకం ప్రారంభించుకున్నాం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు కూడా నిర్మించలేదు.. 230 ఇల్లు ములకనురు సీఎం దత్తత తీసుకున్న గ్రామం వె ఉన్నాయి మేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం పేదలల్లో పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి మన ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుంది. వేములవాడ నుండి ముంబై కి ఏసీ బస్సు పోయేలా ప్రారంభం చేసుకుంటున్నాం. వేములవాడ ఆలయ అభివృద్ధి లో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే విధంగానే జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవు వేములవాడ ఆలయ అభివృద్ధి లో వ్యాపారాలు ఇబ్బందులు పెట్టాలని మాకు లేదు. పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు లేవు భక్తుల మనోభావాలు మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి మండలాలు గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలి అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలి.

# ఆ ఆరు ఎవరికి?

-మొదటిపేజీ తరువాయి

7వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఆశావాహులు కూడా అలక పూనుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తిస్థాయి కేబినెట్ ను ఏర్పాటు చేయాలని పార్టీలోని నేతలంతా కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత? కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం?. ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని భావించినప్పటికీ? పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చింది.మంత్రివర్గ విస్తరణ చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఇక్కడ్నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేబినెట్ లో కొనసాగుతున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలనలో ఉంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. ఈ కోణంలో ఒక్కరిద్దరి పేర్లు బలంగా తెరపైకి వస్తున్నాయి. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో?. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.ఆరు ఖాళీలు మాత్రమే ఉండి? ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పరిశీలించిన హైకమాండ్?. త్వరలోనే పలువురి పేర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అవసరమైతే నాలుగు ఖాళీలను మాత్రమే భర్తీ చేసి? మరో రెండు ఖాళీలను తర్వాత భర్తీ చేసే అవకాశం ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటిపై ఈనెలాఖారులోపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# వివాదాల్లో ఎంపీ రఘునందనరావు

**మెదక్ :** ఇన్నాళ్లపాటు తన వాగ్దాటితో.. ప్రత్యర్థులను ముప్పు తిప్పులు పెట్టే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడ్డారు. ఓ భూ వివాదాన్ని గులాబీ సోషల్ మీడియా తెరపైకి తీసుకువచ్చింది.వివాదాన్ని గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా సంస్థ రఘునందన్ రావు ప్రమేయం ఉందన్నట్టుగా భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఆ సోషల్ మీడియా ఎక్స్ ఫోజ్ చేసిన వివరాల ప్రకారం.. 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు అక్రమంగా కొట్టేసారట. ఆ భూములు మొత్తం కూడా అసైన్డ్ వట. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘునందన్ రావు అక్రమంగా ఈ భూములను తన పేరు, మన కుటుంబ సభ్యుల పేరు మీద చేయించుకున్నారట. దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట్ ? భూమ్ పల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలోని వడ్డెర, దళిత కుటుంబాలకు సంబంధించిన 84 ఎకరాల లావుణి భూమి ఉన్నది. ఇది అసైన్ రకానికి చెందినది. అయితే ఈ భూములను రఘునందన్ రావు కొనుగోలు చేసినట్టు భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఆ ఆరోపణలకు తగ్గట్టుగానే.. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం కూడా తెరపైకి కీలకమైన ఆధారాలను తీసుకొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని రఘునందన్ రావు క్లియర్ పట్టా చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూభారతిలో అసైన్డ్ భూములు పట్టాగా మార్చుకునే అవకాశం ఉందని.. అందువల్లే రఘునందన్ రావుకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది.84 ఎకరాల చుట్టూ రఘునందన్ రావు కంచె వేశారట. అక్కడికి ఎవరూ వెళ్లకుండా బౌన్సర్లతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారట.. దీనిపై వట్టెం రామకృష్ణ అనే న్యాయవాది కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ భూముల బాగోతం బయటికి వచ్చిందని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది?ఈ



వ్యవహారం బయట పెడితే మీడియా సంస్థలకు నోటీసులు పంపిస్తున్నారని.. కేసులు వేసి బెదిరిస్తామని రఘునందన్ రావు భయపెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఇక ఇటీవల కేటీఆర్ కూడా పేరు ప్రస్తావించకుండా రఘునందన్ రావు పై ఆరోపణలు చేశారు. భూములు తన పేరు, కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఆరోపించిన తర్వాత ఇంతవరకు ఆ పార్టీ ఒక్క ఆధారం కూడా బయట పెట్టలేదు. కానీ అనూహ్యంగా రామకృష్ణ అనే న్యాయవాది ఈ వివరాలను బయట పెట్టడంతో.. ఇదేదో తమకృషి వల్లే అన్నట్టుగా భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేసుకుంటున్నది. అంతేకాదు ఆ భూములపై డ్రోన్ ద్వారా తీసిన వీడియోలను సోషల్ మీడియాలో తెగ పోస్ట్ చేస్తున్నది. అయితే 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు, ఆయన భార్య మంజుల, కూతురు సింధు పేరు మీద చేయించారని భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం ఆరోపిస్తోంది. త్వరలోనే మరిన్ని వివరాలు బయటపెడతామని చెబుతోంది. అయితే రాజకీయ దుగ్ధ తో నేరుగా రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తోంది. అంతేకాదు రఘునందన్ రావు వివరణ లేకుండానే ఏకపక్షంగా ఆరోపణలు చేస్తుంది. అయితే రఘునందన్ రావు మాత్రం లీగల్ నోటీసులు పంపిస్తూ.. సదరు సంస్థలపై పరువు నష్టం దావా వేస్తున్నట్టు చెబుతున్నారు.. చూడాలి మరి ఈ భూముల వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో? అన్నట్టు ఈ భూములను తమ ఇష్టానుసారంగా అమ్మినట్టు అక్కడి రైతులు చెబుతున్నారు.

## పేపర్ బోర్డు పేరుతో రియల్ దందా

**ఖమ్మం :** పరిశ్రమల స్థాపనకు కారు చౌకగా ప్రభుత్వ భూములు పొంది నామమాత్రంగా పరిశ్రమలు స్థాపించినట్టు చేస్తూ ప్రభుత్వ భూము ల్లో అక్రమ వెంచర్లతో స్థిరాస్తి వ్యాపారం జో రుగా సాగుతోంది.భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ పరిసర ప్రాంతంలో యదేచ్చగా ప్ర భుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు గెలుస్తున్నాయి. సర్వే నెంబరు 137/1. 20 కుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఈ భూమికి త ప్పుడు సర్వే నెంబర్ 137/2/o చూపి ప్రైవే ట్ పట్టా భూమి పేరుతో కాగితాలు సృష్టించారు.2004 సంవత్సరంలో విజయవాడ కు చెందిన నాగ వెంకట శ్రీలక్ష్మి ఈ భూ మిని కొనుగోలు చేసి, బండా రామిరెడ్డి వద్ద నుండి ఓ అట్టల ఫ్యాక్టరీ నిర్మాణం చేశారు. ఈ ఫ్యాక్టరీ కి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మరో చోట ఉన్న శ్రీ పద్మాలయ పేపర్ బోర్డ్స్ అనే ఫ్యాక్టరీ అ నుమతులను చూపుతూ, ప్రభుత్వానికి చె ల్లించాల్సిన పన్నులకు వేగనామం పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి.పద్మాలయ పేపర్ బోరడ్స్ పాల్వంచ మండలం దంతాల బోర గ్రామానికి చెందిన ఒక గిరిజనుడిని బినామీగా నమోదు చేసినట్లు సమాచారం. ఇటీ వల బినామీ గిరిజనుడికి, కర్మాగారం నిర్వహకులకు మనస్పర్థలు వెలబడటంతో విష యం వెలుగు చూసింది.ఒకవైపు అనుమతు లు లేకుండా అట్టాల ఫ్యాక్టరీ నడుపుతూ, మ రోవైపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ వెంచర్లతో భూదందా సాగుతున్నట్లు తెలుస్తోంది.ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీ, పరిశ్రమల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తో పెద్ద మొ త్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి.గతంలో ఈ స్థలంపై ఎల్ టి ఆర్ కేసులు నమోదైన ఎటు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కల్పించుకొని చెంచుపల్లి మండలం ఇండస్ట్రియల్ పార్కు ఏరియాలో జరుగుతున్న భూధందా పై సమగ్ర విచారణ జరిపించి

## జూన్ 5లోగా విచారణకు రండి

-మొదటిపేజీ తరువాయి

హాజరు కావాలని కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ డెడ్‌లైన్ ఇచ్చింది. జూన్ 6న హరీష్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం విచారణ కమిషన్ గడువును ఇటీవల పొడిగించింది. ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది. కాళేశ్వరం ప్రాజెక్టులలో అవకతవకలు, లోపాలు, నాణ్యత పరమైన ఆరోపణలపై విచారణ జరుగుతోంది. కమిషన్ ఇదివరకే 109 మంది అధికారులు, ఉద్యోగులు, సంబంధిత వ్యక్తులను విచారించి పలు వివరాలు సేకరించింది. ప్రాజెక్టులో కీలకమైన అప్పటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్ రావు, ఈటలను విచారించి మరిన్ని వివరాలు సేకరించాలని కాళేశ్వరం భావిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం.

## నిర్లక్ష్యం అంచున డ్రైవింగ్

-మొదటిపేజీ తరువాయి

తదితర కారణాలతో ఇవి జరుగుతాయి.

**40 శాతం ఇవే ఉంటున్నాయి**

హైదరాబాద్ నగర పరిధిలో నమోదవుతున్న తీవ్ర రోడ్డు ప్రమాదాల్లో సగటున 40 శాతం స్వీయ ప్రమాదాలేనని గతంలో పోలీసులు చేసిన అధ్యయనంలో తేలింది.

ప్రమాదాల్లో క్షతగాత్రులు, మృతుల్లో ఎక్కువ మంది ద్విచక్రవాహనదారులే.

రాత్రిపూట నిద్రమత్తుతో వాహనాలు నడపుతూ అప్రమత్తంగా లేకపోవడం, ఎదురుగా వస్తున్న, రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాలను గుర్తించలేక వాటిని ఢీకొడుతుంటారు.

సెల్ఫ్ యాక్సిడెంట్ ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి కారణం హెల్మెట్ ధరించకపోవడమే.

ఇలా తప్పించుకోవచ్చు..

వాహనాలు నడిపేటప్పుడు ఫోన్‌లో అసలు మాట్లాడకూడదు. కారులో అయితే సీట్‌బెల్టు, బైక్? అయితే హెల్మెట్ తప్పక ధరించాలి.

స్పీడ్ లిమిట్ నిబంధన తప్పనిసరిగా పాటించాలి.

వాహనాల బ్రేకులు, టైర్ల పరిస్థితిని రోజూ తనిఖీ చేసుకోవాలి.

రాత్రిపూట సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మార్గమధ్యంలో విరామం తీసుకోవాలి. దీని వల్ల వాహనదారులకు కొంత ఉపశమనం కలుగుతుంది.

ముందువెళ్లే వాహనానికి కనీస దూరం పాటిస్తే ప్రమాదాలు జరగవు.

## బీటెక్ ఫీజును మించి ఎల్ కేజీ ఫీజు

**హైదరాబాద్ :** కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల లో స్కూల్ ఫీజులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఇంజినీరింగ్ ఫీజుల కంటే కూడా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ఫీజులు భారీగా ఉంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రైవేట్ కాలేజీల్లో ఇంజినీ రింగ్ ఏడాది ఫీజులు రూ.40వేలు నుంచి రూ.లక్ష వరకు ఉన్నాయి. అదే స్కూల్ ఫీజుల విషయానికొస్తే ఏడాదికి లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ విద్యానగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీ ఫీజుకు డొనేషన్ రూ.లక్ష, ఫీజు రూ.1.6లక్షలు ఉంది.మాదాపూర్, కొండా పూర్‌లోని సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చెప్పే స్కూళ్లలోనైతే ఎల్‌కేజీ ఫీజు రూ.4లక్షల వరకుంటే, ఒకటో తరగతి ఫీజు దాదాపు రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీకి రూ.60వేల వరకు డొనేషన్, రూ.1.5లక్షలు ఫీజును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఇందులో రకరకాల పేర్లతో ఈ ఫీజులను వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజులని, స్పెషల్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, డొనేషన్, కంప్యూటర్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ల్యాబ్ ఫీజులని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.కొన్ని స్కూళ్లు మాత్రం వీటికి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం.. అడ్మిషన్ తీసుకునేట ప్పుడు డొనేషన్ల లాంటి పేర్లతో ఎలాంటి ఫీజులను వసూలు చేయవద్దు. కానీ, కార్పొరేట్ పాఠశాలలు వీటిని పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఫీజులను ప్రతి ఏటా 20శాతం నుం చి 50శాతం వరకు పెంచేస్తున్నాయి. బడ్జెట్ స్కూళ్లు (చిన్నవి), ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు వేలు, లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఐఐటీ ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్‌లాం టి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను స్కూ ళ్లు ఆకర్షిస్తున్నాయి. వాస్తవానికి నిబంధనల ప్రకారం స్కూళ్లకు ఈ తరహా పేర్లు ఉండకూడదు. కానీ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో ఇవి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 12వేల వరకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లున్నాయి. ఇందులో 40లక్షల వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఫీజులపై నియంత్రణ ఉండా లని గత కొన్నేళ్లుగా విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ సంఘాలు పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.అయితే ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం 2017లో కేసీఆర్ ప్రభుత్వం ప్రొ ఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమి టీ వేసింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇప్పటికీ ఫీజుల నియంత్రణపై సర్కారు నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఫీజు ల నియంత్రణపై దృష్టిసారించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించింది. పలు సంఘాల ప్రతినిధులు తమ వాదనలు వినిపించారు. ఏటా 15శాతం ఫీజులు పెం చుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.ఫీజుల పెంపు 15శాతం మించితేనే ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రొఫెసర్ తిరు పతిరావు కమిటీ సిఫారసులు అమలుచేయాలని కోరారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై దృష్టిపెట్టాలని, చిన్న చిన్న స్కూళ్లను ఇబ్బందులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మరోసారి దీనిపై ప్రభుత్వం సమావేశమై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు చెబుతున్నాయి

## తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్ :** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. నిత్యం ప్రజల రావణ సరుకు రవాణా భారీ వాహనాలతో పాటు అనేక వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తాయి.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# ఉచిత మెగా వైద్య శిబిరం...

**-విజయం సాధించిన ఆరోగ్య శిబిరం...**



కోరుట్ల మే 20 (వుదయం ప్రతినిధి) స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల క్రమంలో మే 20 2025 (మంగళవారం) కోరుట్ల పట్టణ వాసవి కళ్యాణ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించచారు ఈ శిబిరాన్ని ఫార్చూన్ మెడికేర్ హాస్పిటల్ (కరీంనగర్) డాక్టర్లు సిబ్బంది సమిష్టిగా నిర్వహించారు ఇట్టి శిబిరంలో సుమారు 200 మందికి పైగా స్థానిక ప్రజలు హాజరై ఉచితంగా బీపీ ఈసిజీ షుగర్ పరీక్షలు గుండె స్కానింగ్ (2డి ఈకో ) వంటి పరీక్షలు చేయించుకున్నారు ఇట్టి శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరగడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య సలహాలు కూడా అందించబడ్డాయి ప్రజల స్పందన చాలా విశేషంగా ఉండటంతో ఇలాంటి మరిన్ని ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో నిర్వహించేందుకు ప్రోత్సాహమయ్యింది ఇట్టి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఫార్చూన్ మెడికేర్ హాస్పిటల్ ఆరోగ్య సిబ్బంది హెల్త్ ఇన్సూరెన్స్ వినియోగదారులందరికీ నిర్వాహకులు మనఃపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు ఈకార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ సి వి చారి సీనియర్ సేల్స్ మేనేజర్ పర్వతి సురేందర్ ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ మేనేజర్ గజవెల్లి గణేష్ నిర్వాహకులు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్ మంచాల జగన్ మోటూరి రాజు కటకం వంశీ కృష్ణ ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

# కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణ శిబిరం...

**-మండల విద్యాధికారి గంగుల నరేశం**



కోరుట్ల మే 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో కోరుట్ల మండలం ఈ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పైన ఐదు రోజుల శిక్షణ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ పిల్లలలో విషయ పరిజ్ఞానంతో పాటు పార్టీపిషియల్ ఇంటలిజెన్స్ (ఏ ఐ) ద్వారా బోధన మెరుగుపరిచి పిల్లల్లో బోధన సామర్థ్యాలు పెంచాలని కోరారు అనంతరం స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ మాట్లాడుతూ పిల్లల్లో బావవ్యక్తీకరణ విష పరిజ్ఞానం పై ఆసక్తికరమైన విధంగా బోధన ఉండాలని కోరారు ఉపాధ్యాయుడు ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్ సిరిపురం శ్రీనివాస్ అంకం దామోదర్ గంగుల రణధీర్ అన్నం మహేష్ మాసం చిరంజీవి కోసరి శేఖర్ సిఆర్పిలు గంగాధర్ దేవేందర్ సత్యనారాయణ మన్విత జ్యోతి కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి టాపర్స్ కు సన్మానం...

**-రిలయన్స్ ట్రెండ్స్ వారిచే నిఖిల్ భరత్ కాన్వెంట్ స్కూల్...**



మెట్ పల్లి మే 20 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల ఫ్రెండ్స్ షోరూం ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా 2024 25 విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ పార్కుల సాధించిన మెట్పల్లి పట్టణానికి చెందిన నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సుంకేటి శృతిక 584 మార్కులు బర్మ అవంతిక 582 మార్కులు మ్యాన హాసిని 580 మార్కులు ఆకుల ఆశ్రిత 579 బద్దం రుత్విక 577 మీరే కాకుండా ఉత్తమ మార్పులు సాధించిన మామిడాల కీర్తన శివ పురె సాయి ప్రణవి మద్దిరాల భరత్ చంద్రహాస్ వారి తల్లిదండ్రుల సమక్షంలో నగదు కూపన్ బహుమతిగా అందించి సన్మానించారు ఈ సందర్భంగా ట్రెండ్స్ షోరూమ్ మెట్పల్లి శాఖ మేనేజ్మెంట్ వారు మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతి పట్టణం నగరాలలో చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి వారికి నగదు ప్రోత్సాహంతో గౌరవిస్తుందని ఉత్తమ ప్రతిభావంతులకు స్కాలర్షిప్ స్పాన్సర్ చేస్తుందని తమ ఆహ్వానాన్ని మన్నించి తమ షోరూమ్ కు విచ్చేసి చిరు సన్మానాన్ని స్వీకరించిన విద్యార్థి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మేనేజ్మెంట్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ట్రెండ్స్ మేనేజర్ ఎస్ వినోద్ కుమార్ డిపార్ట్మెంట్ మేనేజర్ భూక్య గణేష్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా భారీ ర్యాలీ:

**బిజేపిజి**




అలంపూర్ మే 20 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ లో బిజేపి పార్టీ, అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూరకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర బిజేపి పార్టీ కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరములు, వడ్డేపల్లి సూరి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి బండల వెంకటరమణ గారు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో పహల్గాం ప్రాంతంలో జరిగినటువంటి ఉగ్రవాదాన్ని నిరసిస్తూ భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర కు సంఘీభావంగా భారత సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భారతదేశం సత్తా ప్రపంచ దేశాలకు తెలిసిందని, అలాగే భారతదేశం మీద సార్వభౌమత్వం మొత్తం మీద దాడి చేస్తే పాకిస్తాన్ లాంటి దేశాలు భారతదేశం మీద దాడి చేసన్తా మతకల్లోలం సృష్టించాలనేటువంటి ప్రయత్నంలో భాగంగా ఈరోజు దాడికి ప్రతికారంగా మన దేశ సైనికులు పాకిస్థాన్ మీద యుద్ధం చేస్తూ ఉగ్రవాద స్థావరాలు నాశనం చేస్తూ పాకిస్తాన్ మీద విజయం సాధించడం జరిగిందని తెలిపారు. భారత సైనికులకు మద్దతుగా ఆపరేషన్ సింధూరకు సంఘీభావంగా వడ్డేపల్లి మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు లాయర్ శ్రీను, వడ్డేపల్లి సూరి, మధు గౌడ్, సంజీవరెడ్డి, నరసింహ,టౌన్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు ,రాజోలు మండల అధ్యక్షులు శశికుమార్, రాజశేఖర్ శర్మ, విశ్వహిందూ పరిషత్ సభ్యులు వెంకట రాములు, తిమ్మప్ప, పెద్దబాబు, రాఘవేంద్ర, పర్ష, రంగస్వామి, బి కే శ్రీనివాసులు, బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిజి ఇంటెలిజెన్స్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ



హనుమకొండ, మే 20(వుదయం జిల్లా ప్రతినిధి) : కాళేశ్వరంకు వెళు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహంకు చేరుకున్న తెలంగాణ ఇంటెలిజెన్స్ డిజిపి శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసు కొని మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు.

# పోలీసులకు పట్టుబడిన 856 కిలోల గంజాయి దగ్ధం



హనుమకొండ, మే 20(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టుబడిన సుమారు 4కోట్ల 28లక్షలు27వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తో పాటు అడిషనల్ డీసీపీ రవి,ఏసీపీ దేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.

# నుతన వధువరులను ఆశీర్వదించిన

**-మాజీ జెడ్.పి.టి.సి శ్రీ పైడి వెంకటేశ్వరరావు**



మే 20 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామం లో వాడే వెంకటేష్ శ్రీమతి లక్ష్మి దంపతుల కుమారుడు వాడే వీరస్వామి, విజయ,లకు ఇటీవలే వివాహం జరుగగా వారి స్వగృహం గొర్రెగుట్ట లో నూతన వధువరులను ఆశీర్వదించి,వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దమ్మపేట మండల ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు దమ్మపేట మండలం మాజీ జెడ్పిటిసి శ్రీ పైడి వెంకటేశ్వరావు .ఈ కార్యక్రమం లో మిడియం సత్యనారాయణ, ,వగ్గేల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# మే 28న ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం...

**-పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో గల ఐఎంఏ భవనంలో జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యులచే మే 28వ తేదీన నిర్వహించే ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం పోస్టర్ ని ఆవిష్కరించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు ఐఎంఈ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ ట్రెజరర్ డాక్టర్ సుధీర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు, గర్భిణీలకు బ్రెడ్లు పంపిణీ



అలంపూర్ మే 20 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ స్టార్ హీరో పుట్టినరోజు సందర్భంగా కిష్టాపురం గ్రామం ఎన్టీఆర్ అభిమానులు రోగులకు పండ్లు, బాలింతలకు బ్రెడ్లు పంపిణీ చేశారు. యూత్ మాట్లాడుతూ 42వ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుకి మండల కేంద్రం హాస్పిటల్ లో జరుపుకోవడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి, జి నరేంద్ర ,కె రాముడు ,కె భీమేష్, జి సుధాకర్, కె పాండు, కె శివ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు లబ్ధిదారుల ఖాతాలో జమ.

**-ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.**
**-ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్.**



ఖానాపురం మే 20 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మండలంలోని రాగంపేట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామంలోని 64 మంది లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయగా 64 మంది లబ్ధిదారులలోని 15 మంది లబ్ధిదారుల ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయగా 9 మంది లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఇండ్ల బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేయగా 9 మంది లబ్ధిదారులలోని ఐదుగురు లబ్ధిదారులు మేకల రజిత, మొగిలి ఐలమ్మ, జోలం రమ, కుందనపెల్లి రేణుక, కె మాధవిల ఖాతాలో డబ్బులు జమైనట్లు ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా లబ్ధిదారులు పూర్తిచేయాలని వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుపుతూ, ప్రభుత్వం నియమ నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు విడుదల వారీగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలుపుతూ మిగిలిన నలుగురు లబ్ధిదారులకు త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల డబ్బులు జమవుతాయని ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు చేస్తూ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయిస్తున్న గ్రామ కార్యదర్శి మాలతను ఇన్చార్జి ఎంపిడిఓ అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని కార్యదర్శులను సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు.

# అభివృద్ధి నిమిత్తం ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తున్న...

**-జగిత్యాల అభివృద్ధిలో ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి పాత్ర ఉంది...**
**-పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్టు ఉంది జీవన్ రెడ్డి వ్యవహారం...**
**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మోతే లో గల పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పనిచేస్తున్నానని అత్యధిక సార్లు గెలిచిన ఎమ్మెల్యే గా చెప్పుకునే జీవన్ రెడ్డి అత్యధిక సార్లు ఓడిపోయారన్న విషయాన్ని మర్చిపోతున్నారని ముఖ్యమంత్రి మంత్రులు తనతో సన్నిహితంగా ఉండడం చూసి అసహనం ఆవేశంతో మాట్లాడుతున్నారన్నారు జగిత్యాల అభివృద్ధిలో ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు పాత్ర ఉందని జీవన్ అంటే జగిత్యాల అని ప్రచారం చేసుకుంటున్నారుని పిల్లి కండ్లు మూసుకొని పాలు తాగినట్టు ఉంది జీవన్ రెడ్డి వ్యవహారం అని జగిత్యాల నూకపల్లి లో 4520 డబల్ బెడ్ రూం ల నిర్మాణం పూర్తి చేశామని కుటుంబ రాజకీయం ప్రోత్సహించి. ద్వితీయ స్థాయి నాయకత్వం లేకుండా చేశారని ఎంపీ అరవింద్ కి మద్దతు ఇచ్చానని మీడియా ముఖంగా జీవన్ రెడ్డి తెలిపారన్నారు జగిత్యాల పట్టణ ప్రాంత ప్రజలు జీవన్ రెడ్డి కి ఎన్నడు మెజార్టీ ఇవ్వలేదని 2014 లో ఇదే ఆఖరి చాన్స్ చివరి ఎన్నిక అని ప్రాధేయ పడితే కొద్ది ఓట్ల తేడా తో గెలిచారు 2018 లో 40శాతం ఓట్లతో గెలుపొందానని అర్ అండ్ బి మంత్రి గా ఉండి న్యాక్ కేంద్రానికి రహదారి లేదని జగిత్యాల చలిగల్ జగిత్యాల తిప్పన్న పెట్ 4 లైన్ల రహదారి కి కృషి చేసిన 900 మీటర్ల లో యావర్ రోడ్డు విస్తరణ చేపట్టానని మౌలిక సదుపాయాలు కల్పన చేయకపోవడంతో జగిత్యాల అభివృద్ధి చెందలేదని పోలాస చలిగల్ వ్యవసాయ క్షేత్రం ధరూర్ క్యాంప్ జీవన్ రెడ్డి రాజకీయాల్లో రాకముందే వచ్చాయని 1976 లో మా తండ్రి అడ్వకేట్ హనుమంతరావు అధ్యక్షులు గా ఉన్నపుడు ఫైర్ స్టేషన్ వచ్చిందన్నారు ఇకనైనా కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్రజలు గెలిపిస్తే గెలిచిన ఎమ్మెల్యే నేను అని అన్నారు ఎమ్మెల్యే గా ఓడిపోయి ఎంపీ గా పోటీ చేస్తే స్థానికంగా మెజార్టీ కూడా రాలేదన్నారు జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా పోటీచేసుకుపోయారని కాంగ్రెస్ పార్టీలో అత్యధికంగా ఓటమిపాలైంది జీవన్ రెడ్డి అని అన్నారు గాంధీభవంలో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నారు జగిత్యాల అంటేనే నేను అంతే గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు నేను ఏమి చేయలేదా రాష్ట్రంలో ఎక్కడ రెండు విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించాను ఎక్కడ లెఫ్ట్ ఇరిగేషన్ చెరువులను ఒకే ప్రయత్నం చేయలేదు భూస్వాములు అని సంబోధిస్తున్నారు మేము ఏం అరాచకాలు చేయలేదు మమ్మల్ని ఎవరూ చెప్పలేదు నేను ఊరు విడిచి వెళ్లలేదు మీడియా ముఖంగా శీనన్న కొరకు బిజెపి అభ్యర్థి అరవిందు కు ఓటు వేయాలని చెప్పలేదా 2014లో నైతికంగా గెలుపు నాదే ఏనాడు అధికారం కోసం పాకులాడలేదు అన్నారు ఇదే చివరిసారి అని చెబితే గెలిపించారు 2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యులుగా అనుకొని భారీ మెజార్టీతో గెలిపించారు జేఎన్టీయూ నాచుపల్లి గుట్టలో న్యాక్ టి ఆర్ నగర్ ను గుట్టలో పెట్టింద్రు సరైనోడు కూడా లేవు నేను కాపాడిన అని చెబుతున్నాను భూములు ఏం కాపాడారో చెప్పాలని సేవ చేసే కుటుంబం నుంచి వచ్చానని ఎవరు ఈ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసి జీవన్ రెడ్డిని కూడా కొట్టారని నన్ను తినిపించాలన్నారు జీవన్ రెడ్డి అనుచరుడు సోషల్ మీడియాలో అనుచిత వాక్యాలు చేస్తున్నారు నేను అలాంటివి సహించండి సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఒప్పుకోరు ఎమ్మెల్యేగా ఓడినా కూడా ఎంపీ ఎన్నికల్లో ఓటమిపాలనలు రాష్ట్ర దేశ అభివృద్ధి సలహాలు ఇవ్వండి హుందాతనం కోల్పోవద్దన్న ఈ కార్యక్రమంలో కొలుగూరు దామోదర్ రావు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ గుర్రాల రాజేందర్ రెడ్డి నక్కల రవీందర్ రెడ్డి గోలి శ్రీనివాస్ కోల శ్రీనివాస్ గన్నె రాజిరెడ్డి ముస్కు నారాయణ రెడ్డి సొల్లు సురేందర్ దాసరి ప్రవీణ్ అల్లే గంగాసాగర్ క్యాదసు నవీన్ ములసపు మహేష్ శ్రీరామ్ భిక్షపతి శరత్ రావు ముకీద్ వంశీ బాబు అజాజ్ శ్రీనివాస్ రవిశంకర్ శేఖర్ శ్రీకాంత్ అంజన్న అంజి రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో 560 మార్కులకుపైగా సాధించిన రజక విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్.

**ఉమ్మడి వరంగల్ జిల్లా రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ సలహాదారుడు దళపతి.**



ఖానాపురం మే 20 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2024 -2025 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలోనీ పదవ తరగతి చదివి 560 పైకి మార్పులు సాధించిన రజక విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్ అందజేస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ సలహాదారుడు చల్లగురుగుల దళపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలోని ఆదర్శ పాఠశాలలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకులాల్లో చదివిన రజక విద్యార్థులకు మాత్రమే ఈ అవార్డ్స్ వర్తిస్తాయని తెలుపుతూ ఈనెల 28 లోపు సంబంధిత విద్యార్థుల మార్కు లిస్టు మెమోను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంతకంతో రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీకి పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ ఈ ఫోన్ నెంబర్లకు 9441454284, 9491821598 ఈ నెంబర్కు వాట్సప్ ద్వారా పంపించవచ్చని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఉల్లెంగల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి ప%శీ%తంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.